జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## సుప్రీంకోర్టు మాజీ సీజేఐని కలిసిన చంద్రబాబు

విజయవాడ, మహానాడు:



సుప్రీంకోర్టు మాజీ సీజేఐ ఎన్వీ రమణను సీఎం చంద్రబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర పరిస్థితులపై ఇరువురూ సుమారు గంటకుపైగా చర్చించారు. రమణ కుటుంబ సభ్యులను సీఎం చంద్రబాబు పలకరించారు.



# చీఫ్ విప్‌గా కూన రవికుమార్?

- డిప్యూటీ స్పీకర్‌గా కాలవ శ్రీనివాసులు?
- సీమలో బోయలకు పట్టం
- కాలవకు కలసిరానున్న శాసనవ్యవస్థపై పట్టు, పూర్వానుభవం
- చీఫ్ విప్ రేసులో ఆంజనేయులు, ధూళిపాళ్ల, చింతమనేని?
- అయినా కూనకే ఎక్కువ అవకాశం?
- ఆయనపై జగన్ జమానాలో 16 కేసులు, తమ్మినేనిపై పోరాటం
- రవికి పదవితో కళింగ సామాజికవర్గానికి అందలం
- శ్రీకాకుళంలో ఇప్పటికే ఇద్దరు బీసీ వెలమకు మంత్రి పదవులు
- సామాజిక సమతుల్యం కోసమే రవికి చీఫ్ విప్ పదవి
- తనకు ఆసక్తిలేదంటున్న కూన రవికుమార్
- మంత్రి పదవి ఇవ్వకపోవడంపై అలక?
- కూన వద్దంటే జీవీకిచాన్స్?
- ఈసారి కొత్తగా 14 మంది విప్‌లు?
- రెండు జనసేన, ఒకటి బీజేపీకి
- ఈ వారంలో నిర్ణయం?

(మార్తి సుబ్రహ్మణ్యం)

మంత్రివర్గం తర్వాత మిగిలిపోయిన శాసనసభ పదవులపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు దృష్టి సారించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసినప్పటికీ ఇప్పటివరకూ డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, విప్ పదవులను భర్తీ చేయకపోవడంపై ఎమ్మెల్యేలలో అసంతృప్తి నెలకొంది. పదవుల భర్తీ విషయంలో తమ పార్టీ అధినేత మళ్లీ తన పాత బాటలోనే నడుస్తున్నారని, ఈ విషయంలో ఆయన ఏమీ మారలేదన్న వ్యాఖ్యలు ఎమ్మెల్యేలలో వినిపిస్తున్నాయి.

పదవుల భర్తీలో గతంలో మాదిరిగానే తమ అధినేత నాన్చుడు విధానం అవలంబిస్తున్నారన్నది వారి అలకకు కారణం. వైసీపీ అధినేత జగన్ పదవుల విషయంలో.. శరవేగంగా నిర్ణయాలు తీసుకున్న వైనాన్ని వారు తమ అధినేతతో పోల్చుకుంటున్నారు. ఐదేళ్లలో జగన్ వందలమందికి పదవులిచ్చిన వైనాన్ని, వారు తమ అంతర్గత సంభాషణలలో చర్చించుకుంటున్నారు.

దీన్ని గ్రహించిన చంద్రబాబునాయుడు.. శాసనసభలో పెండింగ్ పదవులపై సీరియస్‌గా దృష్టి సారించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆ ప్రకారంగా కీలకమైన డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులపై కసరత్తు పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ వారంలో వాటిని ప్రకటించవచ్చంటున్నారు. ఆ మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన బోయ నేత, వివాదరహితుడైన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు డిప్యూటీ స్పీకర్ ఇవ్వవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆ రకంగా రాయలసీమలో అధికంగా ఉన్న బోయ వర్గాన్ని సంతృప్తిపరచవచ్చన్నదే ఆ నిర్ణయం వెనుక వ్యూహమంటున్నారు. పైగా ఎంపి, చీఫ్ విప్, మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా కాలవకు కలసిరానుంది. డిప్యూటీ స్పీకర్‌గా కాలవ ఎంపిక దాదాపు ఖాయమంటున్నారు.

ఇక చీఫ్ విప్‌గా సీనియర్ ఎమ్మెల్యే, కళింగ సామాజికవర్గానికి చెందిన కూన రవికుమార్‌కు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తు న్నాయి. ఆయనకు గతంలో విప్‌గా పనిచేసిన అనుభవం కూడా ఉంది. జగన్ జమానాలో తన సొంత బావ, మాజీ స్పీకర్ త మ్మినేని సీతారాం ఆయనపై 16 అక్రమ కేసులు పెట్టగా, జైలుకు సైతం వెళ్లాల్సివచ్చింది. గత ఎన్నికల్లో ఆయన తమ్మినేనిని ఓడించిన విషయం తెలిసిందే.

పైగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో, కళింగ సామాజికవర్గీయుల సంఖ్య ఎక్కువ. అన్ని వర్గాల్లోనూ వారిదే పైచే యి. అయితే బీసీ వెలమ అయిన అచ్చెన్నాయుడుకు రాష్ట్రంలో, రామ్మోహన్ నాయుడుకు కేంద్రంలో మంత్రులుగా అవకాశం కల్పించారు. దానితో కళింగ వర్గాన్ని తృప్తి పరిచేందుకు, ఆ వర్గానికి చెందిన కూన రవికుమార్‌కు చీఫ్ విప్ ఇవ్వవచ్చంటున్నారు.

అయితే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అసంతృప్తితో ఉన్న కూన, చీఫ్ విప్ పదవిని తిరస్కరిస్తున్నట్లు, శ్రీకాకుళం జిల్లా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దానితో స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడే ఆయనను బుజ్జగించి, ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉంది. బాబు చెబితే కూన చీఫ్ విప్‌ను మిగతా.. 2లో

ప్రేమనగరిలో అరకు

# కాఫీ ఘుమఘుమలు

- అతిథులను అలరించనున్న మన్యం పంట
- అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేసిన చంద్రబాబు

(ఏ.బాబు)

**విశాఖపట్నం:** వేడివేడిగా పొగలు కక్కే కాఫీ తాగడమంటే చాలామందికి ఇష్టం. దాదాపు చాలా మందికి కాఫీ గుబాళింపుతోనే శుభోదయం మొదలవుతుందంటే అతిశయోక్తి కాదేమో.

రాష్ట్రంలోని అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. తాజాగా అలాంటి అరకు కాఫీ ఒలిం



పిక్స్‌లో అతిథులను అలరించనుంది.

మన్యం పేరు చెప్పగానే మనకు రెండు విషయాలు స్ఫురణకు వస్తాయి. ఒకటి అరకు అందాలు, ఇరుకైన




ప్రయాణ మార్గాలు. వెళ్లినవారెవరైనా ఆ ప్రకృతికి ఫిదా అవ్వాల్సిందే. ప్రతి మది పులకరించాల్సిందే. అంతలా అక్కడి అందాలు కనువిందు చేస్తూ అందరినీ కట్టిపడే స్తాయి. మరొకటి కమ్మని అరకు కాఫీ. ఘుమఘుమలాడే దీని సువాసనకు మనసు మైమరచిపోతుంది. ఈ కాఫీకి ఇప్పటికే అనేక అంతర్జాతీయ అవార్డులు దక్కిన విషయం తెలిసిందే.

తాజాగా ప్రేమ నగరిగా పేరొందిన పారిస్‌లో శుక్రవారం నుంచి ప్రతిష్ఠాత్మకమైన ఒలింపిక్స్ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పారిస్కు వచ్చే క్రీడాకారులు, అతిథులు అరకు కాఫీని రుచి చూడనున్నారు.

పారిస్‌లో 2017లో అరకు కాఫీ ఔట్లెట్ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే మరో ఔట్లెట్ను తెరవాలనుకుంటున్నట్లు ఇటీవల ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర ప్రకటించారు. 2018లో పారిస్‌లో జరిగిన ప్రిక్స్ ఎపిక్యూరస్- 2018 పోటీల్లో అరకు కాఫీకి బంగారు పతకం లభించింది.

మరోవైపు అరకు కాఫీని మిగతా.. 2లో

## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ శర్మ

**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ శర్మ నియమితులయ్యారు. ఆమేరకు శనివారం అర్ధరాత్రి రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనతోపాటు సిక్కిం, జార్ఖండ్, చత్తీస్‌షఢ్, మేఘాలయ, మహారాష్ట్ర, అసోం, పంజాబ్ రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.



## శ్రీవారి భక్తులకు మరింత సౌకర్యవంతంగా టీటీడీ సేవలు

- టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ వెంకయ్య చౌదరి

తిరుమల,మహానాడు:

శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం నా అదృష్టం అని టీటీడీ కొత్త అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు.

తిరుమల ఆలయంలో శనివారం టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కుటుంబ సమే



తంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పారాయణ దారులు వేదశీర్వచనం చేశారు.

తర్వాత అదనపు ఈవోకు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తీర్థప్రసాదాలు, స్వామివారి ఫోటో, అగరబత్తులు, గో ఉత్పత్తులను అందించారు. మిగతా.. 2లో



## పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం

- ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా?
- భారతదేశ సంస్కృతి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం
- దుస్తులు చాలా చీప్‌గా ఉన్నాయన్న బెంగళూరు రచయిత డాక్టర్ నందితా అయ్యర్
- నాసిరకం దుస్తులు అంటగట్టారంటూ కామెంట్స్

పారిస్,మహానాడు:

క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న పారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం మిగతా.. 2లో

## 'మట్టి' నుండి మనీ తవ్వుతున్నారు!

- దివిసీమలో మట్టి గ్యాంగ్
- చిరువోలులంక రెవెన్యూ పరిధిలో
- ఎక్కడా తగ్గేదే లే.. గట్టి డాన్లు గురూ
- అడ్డగోలు మట్టి తవ్వకాలు
- మంత్రి కొల్లు, ఎమ్మెల్యే మండలి ఎక్కడ?

అవనిగడ్డ,మహానాడు:

మట్టిబాబులంటే గట్టి బాబులే... అర్ధరాత్రే కాదు.. పట్టపగలూ మట్టిని కొల్లగొట్టగలరు. ఎమ్మెల్యే అంటే లెక్కలేదు. మంత్రిని



పట్టించుకోరు. ఇక కలెక్టర్ అయితే ఏంటీ? ఆర్డీవో ఊహూ.. తాహసీల్దార్ మనోడే. వీఆర్వో మన మిగతా.. 2లో

| S.No | Old Scheme Name | Revised scheme names |
|---|---|---|
| 1 | జగనన్న అమ్మ ఒడి | తల్లికి వందనం |
| 2 | జగనన్న విద్యా కానుక | సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర |
| 3 | జగనన్న గోరుముద్ద | డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం |
| 4 | మన బడి నాడు - నేడు | మన బడి - మన భవిష్యత్తు |
| 5 | స్వేచ్ఛ | బాలికా రక్ష |
| 6 | జగనన్న ఆణిముత్యాలు | అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం |



## విద్యావ్యవస్థ సమూల ప్రక్షాళన

- విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్
- నూతన పథకాల పేర్లు ప్రకటించిన లోకేష్

అమరావతి,

అయిదేళ్లపాటు గత ప్రభుత్వం భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. ఇందులో భాగంగా తొలుత గత ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి పేరుతో ఏర్పాటుచేసిన పథకాల పేర్లకు స్వస్తి చెబుతున్నాం. విద్యారంగంలో విశేష సేవలందించిన భరతమాత ముద్దుబిడ్డల పేర్లను ఆయా పథకాలకు నామకరణం చేసి సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని మిగతా.. 2లో



ఛాన్స్ దొరికితే హైటెక్ సిటీని కూడా అమ్మేవారు

2లో



2017 లోనే గత ప్రభుత్వం ఉదయ్ అగ్రిమెంట్‌లో చేరింది

3లో



భార్య కోసం.. బస్సు చోరీ

3లో



నీతి ఆయోగ్ భేటీ నుంచి దీదీ వాకౌట్

3లో



ఫిర్యాదులు.. . అర్జీల పరిష్కారంపై పవన్ కళ్యాణ్ దృష్టి

4లో



పెద్దిరెడ్డి ఈ సవాల్ కాసుకో..

4లో



మీ విజయం కోసం దేశం ఎదురు చూస్తోంది

5లో



శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

6లో

2
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 28, జులై 2024

## విద్యావ్యవస్థ సమూల ప్రక్షాళన

(మొదటిపేజీ తరువాయి..)

నిర్ణయించాము. ఈరోజు దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్ఫూర్తితో నూతన పథకాల పేర్లను ప్రకటిస్తున్నాను.

తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం, మన బడి-మన భవిష్యత్తు, బాలికారక్ష, అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం పేర్లు ప్రకటిస్తున్నా.

## 'మట్టి' నుండి మనీ తవ్వుతున్నారు!

(మొదటిపేజీ తరువాయి..)

గ్రామసింహమే. ఇదీ మట్టి మాఫియా బాష.

అందుకేనేమో.. గాంధేయవాది మండలి బుద్ధ ప్రసాద్ సామరస్య హెచ్చరికల్ని పట్టించుకోవటం లేదు. ఇక మంత్రి కొల్లు రవీంద్రకు టైమ్ లేదు. ఆఫీసర్లా.. అటు వెళ్లరు. ఇంటి గుమ్మంలోనే సంచి వాలిపోతుంది. ఇదీ జనం భావన. అందుకే మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంక రెవెన్యూ పరిధిలో శనివారం మధ్యాహ్నం నుంచి మట్టి తవ్వకాలు మొదలయ్యాయి. ఇక్కడ మట్టి డాన్ అడ్డగోలుగా మట్టి తవ్వేస్తున్నారు. కడకు కాలువ గట్టునూ తెంచి లారీల్లో తోలేస్తున్నాడు.

### ఎమ్మెల్యే ఘోష.. అరణ్య రోధనే

అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తాను గెలిచిన నాటి నుంచి ప్రతి సమావేశంలో నియోజకవర్గంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సహించేది లేదంటూ వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక శాసనసభ్యుని ఆదేశాలు బేఖాతరు చేస్తూ, మోపిదేవి మండలంలో రెవెన్యూ అధికారులు అక్రమ మట్టి తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారనడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ.

గ్రామాలలో జరిగే చట్ట విరుద్ధ పనులకు పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు బాధ్యత వహించాలని మోపిదేవి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో శాసనసభ్యులు బుద్ధ ప్రసాద్ అధికారులకు సూచించారు. కానీ చర్యలు లేకపోవటంతో.. బుద్ధ ప్రసాద్‌ను జనం అనుమానించక తప్పటం లేదని జనం వాపోతున్నారు. ఇంతకీ రెవెన్యూ అధికారులు ఏ నోట్ల కట్టలను తమ కళ్లకు గంతలుగా వాడుతున్నారనే ఆరోపణలు ఇక భరించక తప్పదు.

## శ్రీవారి భక్తులకు మరింత సౌకర్యవంతంగా టీటీడీ సేవలు

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, టీటీడీ అదనపు ఈవోగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం నలుమూలల నుండి శ్రీవారి దర్శనార్థం ప్రతిరోజు వేలాదిగా విచ్చేస్తున్న భక్తులకు టీటీడీ అందిస్తున్న సేవలను మరింత సౌకర్యవంతంగా, స్నేహపూర్వకంగా అందిస్తామని చెప్పారు. టీటీడీలోని అన్ని విభాగాల అధికారుల సమ న్వయంతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు.

## చీఫ్ విప్‌గా కూన రవికుమార్?

(మొదటిపేజీ తరువాయి..)

ఈసారి మంత్రి పదవి ఇవ్వాలన్న ప్రతిపాదనతో అంగీకరించవచ్చని శ్రీకాకుళం పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నారు.

ఒకవేళ కూన తనకు చీఫ్ వద్దని గట్టిగా చెబితే, అది కమ్మ సామాజికవర్గానికి చెందిన వినుకొండ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు దక్కవచ్చని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు గుంటూరు జిల్లా పార్టీని, సొంత వనరులతో నడిపించిన జీవీ చీఫ్ విప్ రేసులో ఉన్నారు. అదీకాకుండా ఐదేళ్లు పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు, పార్టీని ఆర్థికంగా ఆదుకున్న జీవీకి సైతం అవకాశాలు మెరుగ్గానే ఉన్నాయంటున్నారు.

ఇక పొన్నూరు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేరు మొదటినుంచీ ప్రముఖంగానే వినిపిస్తోంది. ఈ శాసనసభా సమావేశాలలో ఎమ్మెల్యేల సమన్వయం ఆయనే పర్యవేక్షించడంతో, ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే ఆయనకు సంగం డైరీ చైర్మన్ పదవి ఉన్నందున, ఇంత పోటీలో మళ్లీ చీఫ్ విప్ ఇస్తారా అన్న చర్చ కూడా జరుగుతోంది. ఆయన కూడా జగన్ జమానాలో జైలుకు వెళ్లిన బాధితుడే. దెందులూరు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పేరు కూడా, చీఫ్ విప్ పదవికి ప్రముఖంగా వినిపిస్తోంది. పార్టీలో వారియర్‌గా పేరున్న చింతమనేనికే చీఫ్ విప్ ఇవ్వడం సబబన్న వాదన కూడా వినిపించకపోలేదు. ఆయన కూడా జగన్ బాధితుడిగా మారి, జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే.

ఇలాఉండగా.. ఈసారి విప్‌ల సంఖ్యపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. జగన్ హయాంలో 9 మంది విప్‌లను నియమించారు. అయితే ఎంతమంది విప్‌లను నియమించుకోవచ్చన్నదానిపై ఖచ్చితమైన నిబంధనలు, మార్గదర్శకాలు లేవంటున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి 14 మంది విప్‌లను నియమించడం ద్వారా ఎక్కువమందికి అవకాశం ఇవ్వవచ్చని కొందరు, ఇప్పుడున్న తొమ్మిదిమందినే కొనసాగించవచ్చని మరికొందరు చెబుతున్నారు. ఆరకంగా రెండు విప్‌లు జనసేనకు, ఒకటి భాజపాకు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. తమకు రెండు విప్ పదవులు కావాలని జనసేన ఈపాటికే సీఎం చంద్రబాబుకు లేఖ రాసింది. మంత్రి పదవులపై ఆశ పెట్టుకుని నిరాశ చెందిన వారితోపాటు, కులసమీకరణలో స్థానం లభించని వారికి విప్‌లు ఇవ్వాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

చీఫ్ విప్ క్యాబినెట్ హోదా కాగా, విప్‌లకు గతంలో కేంద్ర సహాయమంత్రి హోదా ఉండేది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో నాలుగు దశాబ్దాల నుంచి, అందరికీ క్యాబినెట్ హోదానే లభిస్తోంది. విప్‌లకు ఒక ఎస్కార్టు, ఒక పీఎస్, ఇద్దరు పీఏలను నియమించుకునే అధికారం ఉంటుంది.

## పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం

(మొదటిపేజీ తరువాయి..)

ఉట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని.. మరో రెండు వర్ణాలతో రూపొం దించిన చీరను ధరించి ఆకట్టుకుందీ బ్యాడ్మింటన్ క్వీన్. భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది.

దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. 'తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్((!!!)తో దారుణంగా ఈ దుస్తులు దారుణంగా ఉన్నాయి. ఇందుకోసం ఇంటర్న్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యార్. అయితే తన వ్యాఖ్యలు ఈ డిజైనర్ దుస్తులను ధరించిన క్రీడాకారిణి పట్ల అగౌరవం కాదని కూడా ఆమె వివరణ ఇచ్చారు.

ఒలింపిక్ ప్రారంభ వేడుకల కోసం ప్రఖ్యాత డిజైనర్ తరుణ్ తహిలియాని భారతీయ అథ్లెట్ల కోసం దుస్తులను రూపొందించారు. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ , ఆకుపచ్చ నక్షీ వర్క్‌తో అలంకరించబడిన బూండీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై 'ఇండియా' ఇన్ స్క్రిప్ట్ , ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయి. నాసిరకం దుస్తులు అంటగట్టారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**గుంటూరు జిల్లా తెనాలి :** తన మేనకోడలు హారిక అంత్యక్రియలలో మహానాడు మీడియా అధినేత బోడెపూడి సుబ్బారావు పాల్గొని నివాళులర్పించారు ఈ సందర్భంగా బోడేపూడి మాట్లాడుతూ చదువుపై శ్రద్ధతో కష్టపడి ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్ళిన హారిక ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం, మహానాడు:

భద్రాచలం వద్ద మరోసారి రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. మొన్నటిదాకా నీటిమట్టం 51 అడుగులకు చేరి ఆ తర్వా త మళ్లీ 47 అడుగులకు తగ్గింది. మళ్లీ క్రమంగా పెరుగుతూ వస్తోంది. 48 అడుగులకు నీటిమట్టం చేరడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. శనివారం ఉదయం గోదావరి నీటిమట్టం ఒక్కసారిగా 51 అడుగులకు చేరింది.

ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు. నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. గత



వారం రోజుల నుంచి భద్రాచలం వద్ద నీటిమట్టం పెరుగుతుండటంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భద్రాచలం దిగువన ఉన్న విలీన మండలాల్లో అనేక గ్రామాలు ఇప్పటికీ వరద నీటిలోనే ఉన్నాయి.

## ఛాన్స్ దొరికితే హైటెక్ సిటీని కూడా అమ్మేవారు

- **సభలో విపక్షాలపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎదురుదాడి**

హైదరాబాద్,

దావోస్‌లో జరిగిన ఎంఓయు ల ద్వారా హైదరాబాదులో 45 వేల కోట్ల పైగా పెట్టుబడులు ఈనాడు రావడానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎకో సిస్టంను అభివృద్ధి చేయడమే.

కాంగ్రెస్ ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించడం మా ప్రభుత్వానికి ఉన్న ముందు చూపుకు నిదర్శనం.

హైదరాబాదుకు మణిహారంగా ఉన్న ఔటర్ రింగ్ రోడ్డును 35 ఏళ్లకు లీజు కి ఇచ్చి ఆ డబ్బు మొత్తాన్ని ఒకేసారి తీసుకొని బిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేశారు. బిఆర్ఎస్ పాలకులకు ఛాన్స్ దొరికితే హైటెక్ సిటీని కూడా అమ్మేవారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేనికైనా సిద్ధపడి ఉన్నది. ఔటర్ రింగ్ రోడ్డు లీజ్ పై విచారణ చేయిస్తాం అవసరమైతే క్యాన్సిల్ చేస్తాం. బిఆర్ఎస్ నాయకులు వర్రీ కావొద్దు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి బి ఆర్ ఎస్ మాట్లాడితే ప్రజలు నవ్వుతారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి 600 కోట్ల బకాయిలు చెల్లించలేని దుస్థితి మీది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన 600 కోట్ల రూపాయలను చెల్లించిన చరిత్ర మాది

ఈ బడ్జెట్లో రాజీవ్ ఆరోగ్యశ్రీకి 1065 కోట్ల రూపాయల నిధులు కేటాయించాం. బిఆర్ఎస్ ప్రభుత్వం 2014- 15 సంవత్సరంలో రాజీవ్ ఆరోగ్యశ్రీకి 324 కోట్ల రూపాయల కేటాయించి కేవలం 194 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.2016-17 సంవత్సరంలో 664 కోట్ల రూపాయల కేటాయించి 386 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.

2022 23 సంవత్సరంలో 981 కోట్లు కేటాయించి కేవలం 485 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.2023- 24 సంవత్సరంలో 1001 కోట్ల రూపాయల కేటాయించి 559 రూపాయలు మాత్రమే ఖర్చు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాజు ఆరోగ్య శ్రీ కి సరైన నిధులు కేటాయించలేదని కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరం.

2014 నుంచి 2023 నవంబర్ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు నెలల ఆసరా పింఛను ఎగ్గొట్టి రికార్డుల నుంచి కూడా ఎత్తివేశారు. ఇలా చేసిన బిఆర్ఎస్ నాయకులు ఈనాడు పింఛన్ ఇవ్వడం లేదని కాంగ్రెస్ పై విమర్శలు చేయడం అవివేకం.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన డిసెంబర్ నుంచి ఈ నెల జూలై వరకు రూపాయి పెండింగ్ లేకుండా ఆసరా పింఛన్ల నిధులను ప్రతినెల విడుదల చేస్తున్నాం.

అవ్వని జాగ్రత్తగా కాపాడుకుంటాం. అవ్వని బాధ్యతగా చూసుకుంటాం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ విషయంలో వర్రీ కావద్దు. టాక్స్ రెవిన్యూ విషయంలో 35 వేల కోట్లు రాబడులు ఎట్లా తెస్తారని హరీష్ రావు ఆందోళన చెందుతున్నారు మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ ప్రభుత్వం లాగా మేము ప్రజలపై పన్నుల భారం వ్యయం అలాంటి ఆశలు మీరు పెట్టుకోవద్దు.

మీ ప్రభుత్వం లాగా అడ్మిషన్ల గాలికి వదిలేయడం ప్రతిరోజు సెక్రటేరియట్ వస్తాం అధికారులతో సమీక్షలు చేస్తాం రాబడిని ఎలా తీసుకురావాలో తీసుకువస్తాం కేవలం మూడు నెలల్లోనే రెవిన్యూ రికవరీ యాక్టివ్ ప్రకారంగా సివిల్ సప్లై లో ఉన్న 500 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నాం.ఎఫ్సీఐలో పెండింగ్లో ఉన్న 3561 కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తెచ్చుకుంది. రాబడులు ఎలా తెచ్చుకోవాలో మాకు తెలుసు మీరు ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేస్తున్న.మీ పాలనల్లో రాష్ట్రంలో 25 లక్షల ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. లబ్ధిదారుల నుంచి అప్లికేషన్ ఫీజు తీసుకున్నారు ఆ డబ్బులను వాడుకున్నారు కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గాలికి వదిలేశారు. మీలాగా మేము చేయము.

హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలకు



కేటాయించడంతో రియల్ ఎస్టేట్ మరియు కన్స్ట్రక్షన్ రియాల్టర్లు పెద్ద పండుగ చేసుకుంటున్నారు. మార్టిన్ లూథర్ కింగ్ గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారు. ప్రజలకు ద్రోహం చేసేది బిఆర్ఎస్ అయితే, ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చేది కాంగ్రెస్ అన్నది ఎవరినడిగిన ప్రజలు చెప్తారు

మార్గదర్శకాలు తయారు కాగానే త్వరలోనే రేషన్ కార్డులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తాము.17వేల మంది టీచర్లకు ఒకేసారి పదోన్నతి కల్పించిన ఘనత మా ప్రభుత్వానిది. చిన్న అలజడి పైరవి లేకుండా 35వేల మందికిపైగా ఉపాధ్యాయుల బదిలీలు చేసిన చరిత్ర కూడా మాదే.

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, ప్రభుత్వం కేటాయించి ప్రతి పైసా పారదర్శకంగా అవినీతి లేకుండా ఖర్చు కావడానికి ఆ బాధ్యతలు స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించాం.

రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడే సూచనలు ఎన్ని చేసినా విమర్శలు చేసినా మాకు కోపం రాదు. సహృదయంతో స్వీకరిస్తాం.హైదరాబాద్ ఓల్డ్ సిటీ నీ మేము హెరిటేజ్ సంపదగా భావిస్తున్నాం చారిత్రక కట్టడాలను శుద్ధి చేసి ప్రపంచానికి చూపెట్టబోతున్నాం.

చార్మినార్ పెడస్ట్రైజేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నది. మూసీ నదిని అభివృద్ధి చేసి హైదరాబాద్ నగరం అంటే ఏంటో ప్రపంచానికి చూపిస్తాం ఇందుకోసం సీఎం అనేక ప్రణాళికలు తయారు చేస్తూ ముందుకు వెళ్తున్నారు.హైదరాబాద్ను గ్లోబల్ సిటీగా ప్రపంచ పర్యాటకులు ఆకర్షించే విధంగా డెవలప్మెంట్ చేస్తున్నాం. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత కొన్నిఛానల్‌లో మైనార్టీలకు 3000 కోట్లు కేటాయించారని హిందువులను విస్మరించారంటూ మత వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా విషం చిమ్మే ప్రచారం చేయడం తగదు. సమ్మక్క సారలమ్మ జాతరకు 100 కోట్లు రూపాయలు, బోనాల సందర్భంగా ప్రతి గుడి కొరకు 25 కోట్ల రూపాయలు ఇచ్చాం.హైదరాబాదులో ఉన్న ప్రశాంతమైన వాతావరణం కలుషితం చేసి బ్రతకాలనుకోవడం దుర్మార్గం.

ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తున్నది కులం మతం సంబంధం లేకుండా ఇక్కడ పుట్టిన ప్రతి బిడ్డ తెలంగాణ బిడ్డగా నే చూస్తాం.మత వైశమ్యాలు సృష్టించే విధంగా విషం చిమ్మే వారిని ఈ ప్రభుత్వం క్షమించదు.ప్రజలకు మంచి జరిగే విషయంలో సభలో ఉన్న సభ్యులు ఎవరు కొట్లాడిన మేము స్వాగతిస్తాం.

## ప్రేమనగరిలో అరకు కాఫీ ఘుమఘుమలు

(మొదటిపేజీ తరువాయి..)




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాగా ప్రమోట్ చేశారు. ఇటీవల మన్యం కాఫీ రుచిని ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించిన విషయం తెలిసిందే. గతంలో సీఎం చంద్రబాబుతో కలసి జీ-20 సదస్సులో ప్రధాని మోదీ అరకు కాఫీని రుచిచూశానని ఆయన ట్వీట్ చేశారు. ఈ ట్వీట్పై స్పందిం చిన చంద్రబాబు వీలైతే మరోకప్పు మీతో కలసి కాఫీ తాగాలని ఉందంటూ రీట్వీట్ చేశారు. దేశం మొత్తంగా 12 రాష్ట్రాలు కాఫీని ఉత్పత్తి చేస్తున్నాయి. అందులో ఏపీ ఒకటి. ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో లక్షన్నర ఎకరాల్లో కాఫీ తోటలు సాగవుతున్నాయి. అత్యంత నాణ్యమైన కాఫీ గింజలు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అందుకే అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. సేంద్రియ పద్ధతుల్లో పండించడంతో ఇక్కడి కాఫీ పంటకు డిమాండ్ చాలా ఎక్కువ.

సముద్ర మట్టానికి 3,600 ఎత్తులో గిరిజన కుటుంబాలు సంప్రదాయ పద్ధతిలో పండిస్తారు. ఈ కాఫీ గింజలను, ప్రైవేట్ వ్యాపారులతో పాటు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) సేకరిస్తుంది. అందులో కొంత మొత్తాన్ని ఈ వేలం ద్వారా అమ్మకాలు చేస్తుంది. మరికొన్నింటిని అరకువ్యాలీ కాఫీ పేరుతో మార్కెటింగ్ చేస్తోంది.



మాజీ రాష్ట్రపతి A.P.J. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కలాం చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, ఇతర నేతలు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 28, జులై 2024


# 2017 లోనే గత ప్రభుత్వం ఉదయ్ అగ్రిమెంట్‌లో చేరింది

- అప్పటి ఒప్పందాలను అసెంబ్లీలో బయటపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేసీఆర్ సర్కారు ఉదయ్ ఒప్పందాన్ని బయటపెట్టిన రేవంత్‌రెడ్డి
- ఆధారాలతో ఏకిపారేసిన తెలంగాణ సీఎం రేవంత్



హైదరాబాద్, మహానాడు:

మోదీ సర్కారు ప్రవేశపెట్టిన ఉదయ్ పథకంలో చేరిన నాటి కేసీఆర్ సర్కారై చేసుకున్న ఒప్పందాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సభ సాక్షిగా ఏకిపారేశారు.

'ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో 2017 జనవరి 4 నాడు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం.. 2017 జూన్ 30 ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లకు మీటర్లు బిగిస్తామని, 2018 జూన్ 30లోగా ఫీడర్లకు మీటర్లు పెడుతామని, 2018 డిసెంబర్ 31 లోగా 500 యూనిట్ల విద్యుత్తు వాడే వినియోగదారుల వద్ద స్మార్ట్ మీటర్లు, 200 యూనిట్ల విద్యుత్తు వినియోగదారుల వద్ద 2019 డిసెంబర్ 31 లోపు మీటర్లు పెడుతామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుంది.

ఈ ఒప్పందం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు అమలు చేయకపోతే.. ఈ స్మార్ట్ మీటర్లను బిగించకపోతే, ఈ ఒప్పందం ఉల్లంఘించినందుకు.. కేంద్ర ప్రభుత్వం డిస్కంల మీద చర్యలు తీసుకునే అవకాశముంది. ఇప్పుడు మెడ మీద కత్తి వేలాడుతుంది. ఇది గత ప్రభుత్వం చేసిన దుర్మార్గం. అప్పటి దుర్మార్గమైన ఒప్పందాలు తెలంగాణకు గుది బండగా మారాయి.

అప్పుడు వాళ్లు .. వీళ్లు ప్రేమించుకున్నప్పుడు సంతకాలు పెట్టుకున్నప్పుడు తెలంగాణ ప్రయోజనాలు కనిపించలేదు. ఎన్నికలు దగ్గరికి వచ్చినప్పుడు రైతులు ఉరి వేస్తారని తెలిసి దీన్ని దాచిపెట్టింది. ఈ ఒప్పందం తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు శాఖను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పి.. ఈ రోజు విధిలేని పరిస్థితిని తెలంగాణ డిస్కంలకు తెచ్చి పెట్టింది గత ప్రభుత్వమే. అప్పుడు ఒప్పందాలు చేసుకున్న లీడర్లే ఇప్పుడు అబద్ధాలాడుతున్నారు.

గతంలో చేసిన పాపాలకు తెలంగాణ ప్రజలకు ఇప్పటికైనా క్షమాపణ చెప్పాలి. బడ్జెట్ సమావేశాల్లో మేము ఈ వాస్తవాలను బయటపెట్టాం. తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.

ఉదయ్ ఒప్పందంపై సంతకాలు పెట్టనేలేదని, మీటర్లు పెట్టమని చెప్పినమని బీఆర్ఎస్ లీడర్లు చెప్పిన ఊకదంపుడు మాటలన్నీ అబద్ధాలే.

ఈ ఒప్పందంపై అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఐఏఎస్ అజయ్ మిశ్రా, సదరన్ డిస్కం సీఎండీ రఘుమా రెడ్డి, నార్తర్న్ సీఎండీ ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. వీళ్లు చేసిన దుర్మార్గం కారణంగా ఇప్పుడు విధిలేని పరిస్థితిలో మన ప్రభుత్వానికి, మన వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలి.'

# అది శ్వేతపత్రం కాదు.. ఒక సాకు పత్రం

- సూపర్‌సిక్స్ అమలు ఊసే ఎత్తని ప్రభుత్వం
- తొలి ఓవర్‌లోనే బాబు సర్కార్ డక్‌అవుట్
- సంపద సృష్టిస్తామన్నారు. ఏమైంది?
- అప్పులు చేస్తూ పోవడమే సంపదా?
- హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబు విడుదల చేసింది శ్వేతపత్రం కాదని.. అది ఒక సాకు పత్రమని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. అసలు శ్వేతపత్రానికే అర్థం మార్చిన చంద్రబాబు.. రాష్ట్రాభివృద్ధి కోసం వాస్తవ పరిస్థితులు వివరిస్తూ, తామేం చేయబోతున్నామో చెప్పకుండా.. గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ.. అన్నింటికీ మమ్మల్ని బాధ్యులను చేస్తూ.. వైట్‌పేపర్ల పేరుతో డ్రామాలు చేస్తున్నారని బుగ్గన ఆక్షేపించారు.

ఎన్నికల ముందు టీడీపీ అట్టహాసంగా ప్రకటించిన సూపర్ సిక్స్.. అమలుకు ముందే, తొలి ఓవర్‌లోనే డకౌట్ అయిందని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు. బాబు వైఖరి చూస్తుంటే.. 'మీరంతా కొండను ఎత్తి, నా నెత్తిపై పెట్టండి. నేను దాన్ని మోస్తాను' అన్నట్లు ఉందని బుగ్గన వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ఆదాయం రూ.2.40 లక్షల కోట్లు కాగా.. రెగ్యులర్ జీతభత్యాలు, పెన్షన్లు, సబ్సిడీలు, పీడీఎస్, అప్పులకు వడ్డీలు, ఇతర పరిపాలన అవసరాల కోసమే రూ.2.50 లక్షల కోట్లు ఖర్చవుతుందన్న ఆయన.. ఆ అవసరల కోసమే ఏటా రూ.10 వేల కోట్లు అప్పు చేయల్సిన పరిస్థితి ఉందని చెప్పారు.

మరి అలాంటప్పుడు ఏటా, దాదాపు లక్షన్నర కోట్ల వ్యయమయ్యే పథకాలను చంద్రబాబు ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. వాటిని అమలు చేయలేరన్న విషయం తెలుసు కాబట్టే.. ఇప్పుడు శ్వేతపత్రాల పేరుతో సాకు పత్రాలు రిలీజ్ చేస్తున్నారని దుయ్యబట్టారు.

తల్లికి వందనం కింద ప్రతి పిల్లాడికి రూ.15 వేలు, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500, ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి, రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు.. వీటన్నింటి కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా స్కూళ్లు తెరిచిన నేపథ్యంలో తల్లికి వందనం అమలు కావాల్సి ఉందని గుర్తు చేశారు.

తమ హయాంలో 2014-19 మ్యధ్య, స్థూల ఉత్పత్తి బ్రహ్మాండంగా పెంచామని చంద్రబాబు వైట్‌పేపర్‌లో చెప్పుకోవడాన్ని తప్పు పట్టిన బుగ్గన, కోవిడ్ పీరియడ్.. అది లేని కాలంతో ఎలా పోలుస్తారని ప్రశ్నించారు.

నిజం చెప్పాలంటే.. టీడీపీ పాలన కంటే, తమ హయాంలోనే స్థూల ఉత్పత్తిలో కాస్త వృద్ధి సాధించామన్న ఆయన.. 2014 నుంచి 2019 వరకు దేశ స్థూల ఉత్పత్తిలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి నిష్పత్తి 4.47 కాగా, అదే 2019 నుంచి 2024 వరకు 4.82 గా నమోదైందని చెప్పారు. అది 0.4 శాతం ఎక్కువని వివరించారు.

అదే విధంగా పారిశ్రామిక రంగానికి సంబ్యంధించి, దేశ జీడీజీలో రాష్ట్ర జీడీపీ వాటా 2014 నుంచి 2019 వరకు 2.98 శాతం కాగా, అదే 2019 నుంచి 2024 వరకు 4 శాతమని గుర్తు చేసిన ఆయన, తమ హయాంలో 1.1 శాతం పెరిగిందని.. అయినా తమ పాలనలో ఇక్కడికి పరిశ్రమలు రాలేదని అసత్య ప్రచారం చేశారని ఆక్షేపించారు.

రాష్ట్రంలో టీడీపీ పాలన చివరి ఏడాది 2018-19లో తలసరి ఆదాయం రూ.1,54,031 కాగా, ఆ పెరుగుదల 11.38 శాతం అని చెప్పారు. అదే తమ ప్రభుత్వ పాలనలో చివరి ఏడాది.. 2023-24లో తలసరి ఆదాయం రూ.2,19,518 కాగా, అది 13.98 శాతం పెరుగుదల అని వెల్లడించారు. దీంతో మన రాష్ట్రం 18వ స్థానం నుంచి 13వ స్థానానికి చేరిందని చెప్పారు. అంతేకాక, సులభతర వాణిజ్యం (ఈఓడీబీ)లో రాష్ట్రం వరసగా నెంబర్ వన్‌గా నిల్చిందన్న బుగ్గన, ఇది అభివృద్ధి కాక, మరేమిటని ప్రశ్నించారు.

టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 50 రోజుల్లోనే అపరిమితంగా అప్పు చేసిందని మాజీ ఆర్థిక మంత్రి తెలిపారు. గత జూన్ 20న రూ.2 వేల కోట్లు, జూలై 2న రూ.5 వేల కోట్లు, జూలై 16న మరో రూ.2 వేల కోట్లు అప్పు చేశారని చెప్పారు.

ఈ విషయాన్ని ఎల్లో మీడియా ఎందుకు రాయదని ప్రశ్నించిన ఆయన.. 'మరి మేం చేస్తే అప్పు, టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తే నిప్పా' అని కడిగి పారేశారు. అంతకు ముందు హయాంలో ఒకేరోజు రూ.5 వేల కోట్ల అప్పు చేసినా, ఎల్లో మీడియా రాయలేదని ఆక్షేపించారు.

2014-19 మధ్య రాష్ట్ర అప్పులు 21 శాతం పెరిగితే, తమ హయాంలో 2019-24 మధ్య ఆ పెరుగుదల 12 శాతం మాత్రమే అని మాజీ ఆర్థిక మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర విభజన తరవాత, ఆంధ్రప్రదేశ్ అప్పులు 2014లో రూ.1,18,051 కోట్లు ఉంటే, 2019 నాటికి, అంటే టీడీపీ ప్రభుత్వం గద్దె దిగేనాటికి అవి రూ.2,71,795 కోట్లకు చేరుకున్నాయని.. అంటే టీడీపీ హయాంలో అప్పులు 21.63 శాతం పెరిగాయని చెప్పారు.

అదే తమ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పులు రూ.5.18 లక్షల కోట్లు కాగా, అది 2019-24 మధ్య కేవలం 12.9 శాతం పెరుగుదల మాత్రమే అని తెలిపారు. అయినా ఎల్లో మీడియా దారుణంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.

సంపద సృష్టిలో తాము స్పెషలిస్టులమని చంద్రబాబు చెప్పుకుంటారని.. కానీ అది పూర్తిగా అవాస్తవమని బుగ్గన వెల్లడించారు.

2014-15లో రాష్ట్ర ఆదాయం రూ.90,672 కోట్లు కాగా, 2019లో ఆ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఆ మొత్తం కేవలం రూ.1,14,671 కోట్లు మాత్రమే అన్న ఆయన, ఆదాయం ఏటా 6.09 శాతం పెరిగిందన్నారు.

అదే తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం 16.7 శాతం పెరిగిందన్న ఆయన, ఆ గణాంకాలు చెబుతూ.. 2019-20లో రాష్ట్ర ఆదాయం రూ.1,11,034 కోట్లు కాగా, 2023-24 నాటికి అది రూ.1,76,448 కోట్లకు చేరిందని వివరించారు.

ఆనాడు మేము అధికారంలోకి వచ్చిన తరవాత, 2019 జూలైలో అయినా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామన్న ఆయన, ఇప్పుడు ఈ ప్రభుత్వం ఓట్ ఆన్ ఎక్కౌంట్‌కు పోవడాన్ని ప్రశ్నించారు.

నిజానికి రాష్ట్ర నికర అప్పు రూ.4,38,278 కోట్లు అన్న బుగ్గన, పబ్లిక్ అకౌంట్స్ లయబిలిటీ కింద మరో రూ.80,914 కోట్ల రుణాలున్నాయని తెలిపారు. కార్పొరేషన్ రుణాలు రూ.2.18 లక్షల కోట్లు కాగా, అవి రూ.2.48 లక్షల కోట్లు అని దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు.

కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.90 వేల కోట్లు, ఇంకా అప్‌లోడ్ చేయలేదన్న ఆయన, వాటిని రుణాలుగా ఎలా చూపుతారని ప్రశ్నించారు. ఇంకా ఉద్యోగుల బకాయిలు కూడా కలుపుకున్నా, మొత్తం అప్పులు దాదాపు రూ.7 లక్షల కోట్లు మాత్రమే అని స్పష్టం చేశారు. ఇంకా, తాము తీసుకొచ్చిన 'గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్' (జీపీఎస్) ను ఇప్పుడు దేశమంతా అమలు చేయాలని కేంద్రం యోచిస్తోందని చెప్పారు.

# భార్య కోసం.. బస్సు చోరీ

- ముచ్చుమర్రిలో మరో సంచలనం

(బహదూర్)



విరహమో.. మమకారమో.. ప్రేమో? అనుమానమో? తక్షణమే ఆమెను చూడాలనే తపనతో ఏకంగా ఆర్టీసీ బస్సులో తస్కరించి అటు ఆర్టీసీ డ్రైవర్లకు, ఇటు పోలీసులకు ఓ లారీ డ్రైవరు ముచ్చెమటలు పట్టించాడు. బాలిక అదృశ్యం.. లాకప్ డెత్‌తో పోలీసులను అల్లాడించిన ఈ ముచ్చుమర్రి గ్రామంలోనే ఈ ఘటన చోటు చేసుకోవటంతో.. ఖాకీలు నానా హైరానా పడిపోయారు. ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకుని ఊపిరి పీల్చుకున్నారు.

ఈ సంచలనాత్మక ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన దరగయ్య ఓ లారీ డ్రైవర్. ముచ్చుమర్రి గ్రామానికి చెందిన మహిళతో వివాహం అయ్యింది. వీరికి ఓ బిడ్డ ఉంది. ఇక లారీ డ్రైవరు కావటంతో దరగయ్య ట్రిప్‌కి వెళ్లాడు. శనివారం తెల్లవారుజామున ఇంటికి వచ్చాడు. ఇంట్లో భార్య, పిల్లలు లేరు. భర్త లారీ డ్రైవరుగా పనికి వెళ్లటంతో ఒంటరిగా ఉండలేక గత కొన్నిరోజులుగా భార్య ముచ్చుమర్రి గ్రామంలో ఉంటోంది. తన భార్యను కనపడక పోవటంతో ఆత్రుతగా ఆమెను కలిసేందుకు శనివారం తెల్లవారు జామున ఆత్మకూరు బస్టాండ్ కు దరగయ్య వెళ్లాడు. ముచ్చుమర్రికి వెళ్లేందుకు వాహనాలు లేవు. దీంతో బస్టాండ్‌లో బస్సును ఎక్కి చూశాడు. బస్సు తాళాలు కనిపించటంతో బస్సులోనే వెళ్లి భార్యను చూడాలనుకున్నాడు.

అంతే బస్సును నడుపుకుంటూ ముచ్చుమర్రికి బయలు దేరాడు. ఆత్మకూరు డిపోలో డ్రైవర్ వచ్చి చూడగా బస్సు కనిపించలేదు. ఈ విషయాన్ని ఆర్డీసీ డ్రైవర్ ఆత్మకూరు డిపో అధికారులకు తెలిపారు. వెంటనే బస్సు ఎటువెళ్లిందని సీసీ కెమెరాలు పరిశీలించారు. బస్సు నందికొట్కూరు వైపు వెళ్లిందని తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. ముచ్చుమర్రి వైపు బస్సు వెళ్లిందని తెలిసి ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌కు ఆర్డీసీ అధికారులు పిర్యాదు చేశారు.

ముచ్చుమర్రి ఏఎస్ఐ కృష్ణుడు బస్సును ఆపి దరగయ్యను అదుపులోకి తీసుకుని, బస్సును స్వాధీనం చేసుకున్నారు. దరగయ్యను విచారించగా భార్యను చూసేందుకు బస్సు తెచ్చానని ఒప్పుకున్నాడు. బస్సును ఆత్మకూరు డిపో వారికి అప్పగించినట్లు ఏఎస్ఐ కృష్ణుడు తెలిపారు.. ఏది ఏమైనప్పటికి ఆత్మకూరు డిపోలో బస్సుకే తాళాలు పెట్టడం అక్కడ పని చేస్తున్న డ్రైవర్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.

# రాజు ఇంట సినీ సంగీత సాహిత్య సమ్మేళనం

(అన్వేష్)

ఉండి టీడీపీ ఎమ్మెల్యేరఘురామకృష్ణంరాజు కేవలం రాజకీయ నాయకుడే కాదు. ప్రత్యర్థులపై పొట్టచెక్కలయ్యేలా వ్యంగ్యాస్త్రాలు సంధించే రాజు.. సంగీత-సాహితీపిపాసి అన్న సంగతి చాలా మందికి తెలియదు. సాహిత్యంపై అవగాహన ఎక్కువ. పూర్వం





రాజులు కవిపండితుల దర్బారు నిర్వహిస్తే.. ఈ రఘురామరాజు కూడా సినీ కవి పండిత నటశేఖరులతో తరచూ దర్బారు నిర్వహిస్తుంటారు. పాత సినిమాలకు సంబంధించి సంగీత-సాహిత్యం గురించి రాజును అడిగితే, సినిమా పేర్లతో సహా ఠక్కున చెప్పేస్తారు. డైలాగులూ వినిపిస్తారు.

సినీ, సంగీత, సాహితీరంగాల్లో ఆయనకున్న మిత్రబృందం అసంఖ్యాకం. ఇంట్లోనే గానాబజానా పెట్టేస్తారు. అలాంటి బహుముఖ ప్రజ్ఞాశాలి ఇంట్లో సినీ సంగీత-సాహితీమూర్తుల సమ్మేళం జరిగింది. కవి-కళాకారుడు-ప్రయోక్త- నవరసనటనా శేఖరుడు తనికెళ్ల భరణికి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే రఘురామరాజు నివాసంలో సంగీత-సాహితీమూర్తుల సంగమం ఆవిష్కృతమయింది.

మణిశర్మ, కోటి, కోన వెంకట్, మచ్చ రవి, వీఎన్ ఆదిత్య, సింహ, రావురమేష్, ఎన్ఆర్ఐ వంశీ ఈ సంగ^మంలో మునిగి తేలిన అపురూప దృశ్యమిది.

# నీతి ఆయోగ్ భేటీ నుంచి దీదీ వాకౌట్

- చంద్రబాబుకు 20 నిమిషాలు ఇచ్చారు.. నా మైక్ కట్ చేశారు
- బడ్జెట్‌లో పశ్చిమ బెంగాల్‌పై వివక్ష
- ప్రాంతీయ పార్టీలను అవమానించడమే
- టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



న్యూఢిల్లీ,మహానాడు:

ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లోని కల్చరర్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 9 వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీతోపాటు ఎన్డీఏ కూటమిలోని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

అయితే ఎన్డీఏ కీలక భాగస్వామిగా ఉన్న బీహార్ సీఎం, జేడీయూ అధినేత నితీష్ కుమార్.. ఆ సమావేశానికి రాకుండా డిప్యూటీ సీఎంలను పంపించడం తీవ్ర చర్చనీయాశంగా మారింది. మరోవైపు.. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రాలకు వివక్ష చూపిస్తోందని ఆరోపిస్తూ ఇండియా కూటమిలోని పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల సీఎంలు నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి రాలేదు.

ఇక ఇండియా కూటమిలో భాగస్వామికి ఉన్న టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. మాత్రమే నీతి ఆయోగ్ సమావేశం నుంచి హాజరైనా.. మధ్యలో నుంచే ఆమె వాకౌట్ చేయడం ప్రస్తుతం తీవ్ర దుమారం రేగింది. తాను మాట్లాడుతుంటే మైక్ కట్ చేశారని సమావేశం నుంచి బయటికి వచ్చిన తర్వాత మీడియా ముందు దీదీ ఆవేదన వ్యక్తం చేశారు.

తమ రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి తాను మాట్లాడటం ప్రారంభించగానే.. తన మైక్ ఆఫ్ చేశారని ఆమె ఆరోపించారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పశ్చిమ బెంగాల్‌పై వివక్ష చూపారని.. రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ తాను మాట్లాడగానే తన మైక్ ఆపేసి.. మాట్లాడకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు.

తనను మాట్లాడకుండా ఎందుకు వివక్ష చూపుతున్నారని తాను ప్రశ్నించానని.. ప్రతిపక్షాల తరఫున హాజరైంది తాను ఒక్కదాన్నేనని మమతా బెనర్జీ చెప్పారు. విపక్షాల నుంచి వచ్చిన తను ఒక్కదాన్ని కూడా వారు ఆపారని ఆరోపించారు. సమా వేశంలో పాల్గొన్న మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు తనకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమేనని దీదీ అసహనం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడేందుకు 20 నిమిషాల సమయం ఇచ్చారని.. ఇతర బీజేపీ సీఎంలకు కూడా 15 నిమిషాలు కేటాయించారని తెలిపిన దీదీ.. తనకు మాత్రం 5 నిమిషాల కంటే తక్కువ సమయం ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా చేయడం అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడమేనని ఆమె విమర్శించారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ తాను నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని తేల్చి చెప్పేశారు.

ఇక మమతా బెనర్జీ చేసిన ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నేతలు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్ సమావేశాన్ని ఒక వేదికగా చేసుకున్నారని విమర్శలు చేశారు.

ఈ నీతి ఆయోగ్ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యులు పాల్గొన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన చర్యలే ఈ భేటీలో ప్రధాన అంజెండాగా నిర్ణయించారు.

జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ సమావేశానికి రాకపోవడం గమనార్హం. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న సీఎంలు గైర్హాజరయ్యారు.

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జైలులో ఉండగా.. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ సీఎం పినరయి విజయన్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు.. నీతి ఆయోగ్ సమావేశానికి రాలేదు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, జులై 2024

## వ్యవసాయంపై ఒక్క మంత్రికీ అవగాహన లేదు

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారన్నారు.

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్డీఎస్ఏ పేరుతో



కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు.

ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

## అయ్యో... కలం కూలీలూ...

(బహదూర్)

విధి నిర్వహణలో విలేఖరుల శ్రమ ఏంటో ఈ ఘటన నిరూపిస్తుంది. ఆకలి తెలీదు.. దప్పిక ఉండదు. ఇంటి దగ్గరు భార్య పిల్లలు తిన్నారో? లేదో గుర్తుకు రాదు. ఒకటే ధ్యాస. ప్రజల కష్టాలు గుర్తించాలి. మంత్రుల ఊరట ఏంటో తెలుసుకోవాలి.

ఇదే లక్ష్యంతో గోదారినది ఉగ్ర రూపంలో ఉరకలేస్తుంటే.. ముంపు ప్రాంతాల్లో జనం ప్రాణాలు ఉగ్గబట్టి ఉక్కిరి బిక్కిరి అవుతుంటే.. పరామర్శలకు బయలుదేరిన మంత్రుల కార్యక్రమ కవరేజీకి వెళ్లిన 30 మంది ఏలూరు జిల్లా జర్న లిస్టుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట డీపీఆర్ఓ ఏర్పాటు చేసిన ఆర్టీసీ లగ్జరీ బస్సు రివర్స్ చేస్తుండగా గోతిలో ఇరుక్కుంది.

అటు వైపు వర్షం, ఇటు వైపు నిండు గోదావరి, వరద పెరిగితే ఏమీ జరుగుతుందోనని అర్థం కాని స్థితి. మార్గమధ్యలో చిక్కుకున్న జర్నలిస్టులకు ఎన్డీఆర్ ఎఫ్ దళమే దిక్కు. మధ్యలో



... ఫోటోలు పెట్టండి. వార్త ఇవ్వండి అని నెట్ వర్క్ ఇన్ చార్జీల హుకుం. జీతాలు సకాలంలో ఇస్తారా? ఆ ఒక్కటీ అడక్కూడదు. యాడ్ లు తేవాలి. క్యాష్ అండ్ క్యారీ అయితే కంపెనీకి మరీ మంచిది. ఇదీ మన జర్నలిస్టుల బతుకు.





## శాకాంబరీదేవిగా అమ్మవారు

- చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా ఆషాడ గోరింటాకు పండుగ
- ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

చీమకుర్తి, మహానాడు :

ఆషాడ మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో గోరింటాకు పండగ శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి, శిద్దా సుధీర్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. గోరింటాకు పండుగలో అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు. నేటి తరాలకు హిందూ సాంప్రదాయాలను గుర్తు చేస్తూ లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలు జరిపారు. హిందూ పండుగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు. శాకంబరీ దేవిగా



దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు చీమకుర్తి, దర్శి, మార్కాపురం, ఒంగోలు తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసివున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష కుంకుమ అర్చన, విశేష పూల అలంకారాలు నిర్వహించారు.

### ప్రత్యేక పూజల్లో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

ఆషాడ గోరింటాకు పండుగ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా



రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వివిధ రకాల కూరగాయలతో, అమ్మవారికి ఇష్టకరమైన పదార్థాలతో పాటు శిద్దా లక్ష్మీ పద్మావతి, సువాసినిలతో కలిసి గోరింటాకు రుబ్బి అమ్మవారికి చీర, రవికె, గాజులు, పసుపు, కుంకుమ, పండ్లు 108 రకాల పదార్థాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారి మహా హారతి వైభవంగా నిర్వహించారు.

వాసవి అమ్మవారి కీర్తనలు, కోలాటం, భజనలు చేశారు. జై వాసవి నినాదంతో హరిహర క్షేత్రం భక్త జనసంద్రంగా మారింది. పూజ కార్యక్రమం అనంతరం శిద్దా లక్ష్మీ పద్మావతి ముత్తైదువులకు పసుపు కుంకుమ, గాజులు, ప్రసాదాలు అందజేశారు.

ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు,శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయిబాబు దంపతులు, శిద్దా ప్రసాద్, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా జయశ్రీ,శిద్దా పుష్పాలత,శిద్దా జయభారతి, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ,పల్లపోతు పద్మ, అరుణ, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ,హరి కుమారాచార్యులు, హరి కృష్ణ శర్మ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఫిర్యాదులు...అర్జీల పరిష్కారంపై పవన్ కళ్యాణ్ దృష్టి

- వెంకటగిరిలో మహిళలను, వృద్ధులను వేధిస్తున్న ముఠాలపై వచ్చిన ఫిర్యాదుకు స్పందించి తిరుపతి ఎస్పీతో ఫోన్లో మాట్లాడిన పవన్ కళ్యాణ్
- గంటల వ్యవధిలో స్పందించిన పోలీసు యంత్రాంగం... కేసులు నమోదు చేసి బైండోవర్

అమరావతి,మహానాడు:

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ్న కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను, ఫిర్యాదులను శనివారం ఉదయం నుంచీ పరిశీలిస్తున్నారు. తన కార్యాలయ



సిబ్బందితో కలసి ఉప ముఖ్యమంత్రి స్వయంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదువుతున్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతోపాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను ఫిర్యాదుల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. తన శాఖల పరిధిలోని ప్రతి అంశాన్నీ అధికారులతో మాట్లాడి నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపిస్తున్నారు.

తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలియచేసిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్స్‌పై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులను, యువతులను, మహిళలను వేధిస్తున్నారని... వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు.

అదే విధంగా యువతుల ఫోటోలు తీసి ఇంటర్నెట్లో ఉంచి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలుపెట్టడం, ఇళ్లపై రాళ్ళు వేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు.

సదరు యువకులు వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫోటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని వాపోయారు. ఆ యువకులు ఒక మహిళా ఎస్సైను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్.పి.సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలి అన్నారు. ఆడ పిల్లలను, మహిళలను వేధించేవారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ తెలిపారు.

### పోలీసుల తక్షణ స్పందన

పవన్ కళ్యాణ్ తెలిపిన అంశంపై తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు స్పందించి సంబంధిత డివిజన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వెంకటగిరి ఎన్టీఆర్ కాలనీకి వెళ్ళి అక్కడి ప్రజలతో మాట్లాడి... వారిని వేధిస్తూ ఇబ్బందిపెడుతున్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. బైక్స్‌పై మితిమీరిన వేగంతో ప్రమాదకరంగా సంచరిస్తూ వేధిస్తున్నవారిని పట్టు కొని కేసులు నమోదు చేసి బైండోవర్ చేశారు.

## భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ, మహానాడు:

శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కలాం వర్థంతిని పురస్కరించుకొని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో స్తానిక నేతలతో కలసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, 'మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే



ఆయన స్వభావం ఎందరికో మార్గనిర్దేశం. 'కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి' అని కలాం చెప్పిన మంచి మాట యువతలో ఆత్మవిశ్వాసం నింపుతుందన్నారు. ఒక శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించిన కలాం. తర్వాత అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు ఎన్నో విజయాలు అందించారన్నారని పేర్కొన్నారు.

## పెద్దిరెడ్డి ఈ సవాల్ కాసుకో..

- మిథున్ రెడ్డి ఓ శుద్ధపూస
- ఓటమితో వైసీపీకి బుద్ధి రాలేదు
- పెద్దిరెడ్డి దోపిడీలు భూములు, గనులు, ఇసుక, విద్యుత్తు అన్నింటా...
- బీసీ యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్

తిరుపతి,మహానాడు:

గత అయిదేళ్లలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ భూములను తమ సొంత ఆస్తులలాగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పంచుకుని తిన్నారని బీసీ యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపించారు

శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి, అతని మనుషులు కేవలం భూములను మాత్రమే కాకుండా గనులు, ఇసుక, విద్యుత్తు అన్నింటా దోచుకున్నారని అధినేత మండిపడ్డారు.. పెద్దిరెడ్డి కంపెనీ పీఎల్ఆర్ కి లబ్ధి చేకూర్చడానికి అక్రమ ప్రాజెక్టులు కట్టబెట్టారని.. రైతుల భూములు దోచుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రంలోని సామాన్య ప్రజల నుండి ప్రతీ ఒక్కరూ గత అయిదేళ్ల దోపిడీ, అరాచకాలపై ఆశ్చర్యపోతున్నారనీ పేర్కొన్నారు.

రాష్ట్రంలోను, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోను జరిగిన అక్రమాలు కల్లెదురుగా కనిపిస్తున్నా.. ఎంపీ మిథున్ రెడ్డి నిన్న డిల్లీలో మాట్లాడుతూ "మేము అమాయకులం, మేము ఉద్ధారకులం, మేము సచ్ఛీలులం, అన్యాయం చేయలేదు, మాకు దోపిడీ, దౌర్జన్యం రాదు" అని నిస్సిగ్గుగా మాట్లాడారని రామచంద్ర యాదవ్ దుయ్యబట్టారు.. మిథున్ రెడ్డి ప్రస్తావించిన అఫిడవిట్ అంశంపై కాకుండా మీరు ప్రకటించని, చూపని ఆస్తుల గురించి మాట్లాడాలని సవాల్ చేశారు.

"మీరు దోపిడీ చేసిన, దౌర్జన్యంగా లాక్కున్న ఆస్తుల గురించి, మీ తండ్రి గారి ఎన్నికల అఫిడవిట్ లో చూపించని ఆస్తులు 142 నేను సేకరించి కోర్టుకి ఇచ్చాను. మీ దోపిడీలో ఇవి కేవలం 1% మాత్రమే.. మీరు పొందుపరచనీ ఆస్తుల వివరాలపై విచారణ జరుగుతుందని చెప్పారు. కోర్టులో విచారణ సందర్భంగా అధికారులకు, కొందరికి నోటీసులు





ఇచ్చారని పేర్కొన్నారు "

ఈ 142 ఆస్తుల్లో ఏ ఒక్కటీ మాది కాదు అని మీరు నిరూపించినా తాను రాజకీయాల నుండి వైదొలుగుతానని, ఈ సవాల్ స్వీకరించి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లేదా మిథున్ రెడ్డిలో ఎవరైనా ఈ 142 ఆస్తుల గురించి మాట్లాడాలని, నిరూపించుకోవాలని సవాల్ చేశారు.

### పోరాటం ఆగదు..

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అతని కుటుంబ సభ్యులు, అనుచరుల ఆగడాలు, అక్రమాలను బయటపెట్టి తీరుతానని.. పుంగనూరు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పెద్దిరెడ్డి అరాచకాలకు శాశ్వత విముక్తి కోసం తాను పోరాటం చేస్తూనే ఉంటానని రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు.

గత ప్రభుత్వంలో "రాష్ట్రంలో ఒక మంత్రి ఆయన స్థాయిలో ఇంతగా అవినీతి చేస్తే.. విదేశాల్లో షాపింగ్ కాంప్లెక్స్ లు, బొగ్గు గనుల వ్యాపారాలు చేసే స్థాయికి ఎదిగారంటే.. మిగిలిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఏ స్థాయిలో అవినీతి చేశారో.. ఈ కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

ఇంత అరాచకాలు, దోపిడీ చేసిన తర్వాత కూడా జగన్ సిగ్గు లేకుండా.. ప్రతిపక్ష హోదా కోసం కోర్టుకి వెళ్ళడం అవివేకం అనీ.. ఒకవేళ పులివెందుల ప్రజలు ఓడిస్తే.. దానిపై కూడా కోర్టుకి వెళ్లేలా జగన్ నవ్వులపాలయ్యారని దుయ్యబట్టారు.. వేయి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్టు.. లక్షల కోట్లు దోచుకుని, ఎన్నో అరాచకాలు చేసిన జగన్ డిల్లి వెళ్లి ధర్నాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 28, జులై 2024

# మాదకద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

- ఆంటీ నార్కోటిక్స్ స్పింగ్ డీఎస్పీ సుబ్బరామిరెడ్డి

**అల్వాల్, మహానాడు:**

యువత మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ స్పింగ్ డీఎస్పీ సుబ్బరామిరెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఉత్తర్వుల మేరకు అవగాహన సదస్సు అల్వాల్ లోని పల్లవి మోడల్ స్కూల్లో శనివారం జరిగింది. యాంటీ డ్రగ్స్ వారియర్స్ "యువత మేలుకో" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిషేధంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ చెడుస్నేహాలు,



పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే అనేక రుగ్మతల బారిన పడతారన్నారు. ఎన్డీపీఎస్ యాక్ట్ చట్టాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాల




న్నారు. వీటికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అమాయక పిల్లలతో వ్యాపారం చేసి మత్తు పదార్థాలు అమ్మి డబ్బు సంపాదించడం సెక్షన్ 77 కింద నేరం, జె జె యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువత మేలుకో ఎన్జీవో ఫౌండర్ చాట్లపల్లి పురుషోత్తం , కో ఫౌండర్ శ్రీనివాస్, టీమ్ మెంబర్స్ శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, తెలంగాణ ఆంటీ డ్రగ్స్ వింగ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి, మహేష్ ఏఎస్ఐ, స్కూల్ ప్రిన్సిపల్ సునీల్ నాగి, పాల్గొన్నారు.

# శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- వేలెత్తి చూపించే పరిస్థితి రాకుండా చేద్దాం
- ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:**

నియోజకవర్గంలో శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మున్సిపల్ సచివాలయ శానిటేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. గత కొద్దిరోజులుగా వర్షాలు తీవ్రంగా పడుతున్న నేపథ్యంలో వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపై పారుతోందని, ఫలితంగా దోమలు వ్యాపిస్తున్నాయనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం గురించి సరైన నిర్ణయం తీసుకునే బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నందున ప్రజల కోసం పని చేయాలన్నారు. మనం చేసే పనే మనకు గుర్తింపు తీసుకొస్తుందనే విషయాన్ని గుర్తెరిగి పని చేయాలని సూచించారు.

సైడ్ కాలువల విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించిందని పేర్కొన్నారు. ఇళ్ల నుంచి వచ్చే మురుగు తొలగింపు పై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పుడు పట్టించుకోకుంటే.. తర్వాత వ్యాధులు ప్రబలితే పరుగులు పెట్టినా ఫలితం



ఉండబోదన్నారు. ఎవరైనా పని చేయకపోయినా కొంత కాలం వేచి చూస్తానని, అప్పటికీ చేయకుంటే మాత్రం చర్యలు తప్ప వన్నారు. రాష్ట్ర అభివృద్ధికి యువత పాత్ర అత్యంత కీలకమైనదని, ఎవరో చెప్పే వరకు కాకుండా అభివృద్ధిపై మీ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పని చేసిన సిబ్బందికి అవార్డులు,రివార్డులు ఇచ్చేలాచూస్తాన న్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అది కారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించే బాధ్యతను వ్యక్తిగతంగా తీసుకుంటానని ఎమ్మెల్యే డా.చదలవాడ శానిటేషన్ సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్ట కిరణ్, వాసిరెడ్డి రవి, కొవ్వూరు బాబు, మస్తాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమాగా ఆదాయ పన్ను రిటర్న్

**హైదరాబాద్, మహానాడు:**

మీరు వరుసగా మూడు సంవత్సరాలు ఆదాయపు పన్ను రిటర్న్‌లను చేసినట్లయితే ప్రమాద బీమాగా ఉపయోగపడుతుంది. ఆదాయపు పన్ను రిటర్న్ చేసిన వ్యక్తి ప్రమాద వశాత్తు మరణిస్తే రిటర్నులు చేసిన దానికి పది రెట్లు ఆ కుటుంబం లబ్ధి పొందే అవకాశం ఉంది. ఒక వ్యక్తి గత మూడేళ్లుగా ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేసి ఉంటే, ఆ వ్యక్తి కుటుంబానికి గత మూడేళ్లుగా అతని సగటు వార్షిక ఆదాయానికి పది రెట్లు మొత్తాన్ని ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. అవునా! అని ఆశ్చర్యపోవచ్చు, కానీ ఇది నిజం. అందుకు ప్రభుత్వ నిబంధనలు కూడా ఉన్నాయి.

ఉదాహరణకు ఓ వ్యక్తి వార్షిక ఆదాయం ఐదు లక్షలు ఉంటే దానికి పదిరెట్లు అంటే యాభై లక్షల రూపాయలు ఆ వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుండి డబ్బు పొందే హక్కు ఉంది. ఈ సమాచారం తెలియకపోవడంతో చాలామంది ప్రభుత్వం నుండి ఈ క్లెయిమ్‌ను తీసుకోరు. అంటే వరుసగా మూడు సంవత్సరాలు రిటర్నులు దాఖలు చేయకపోతే ఆ కుటుంబానికి డబ్బు రాదని కాదుగానీ, అలాంటి సందర్భంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.1.5 లక్షలు




కోల్పోతారు. చాలామంది రిటర్న్‌లు దాఖలు చేయని కారణంగా ఈ లబ్ధిని పొందలేరు. న్యాయవాది మనీష్ డి.కుమావత్ మాట్లాడుతూ మోటార్ చట్టం, 1988 లోని సెక్షన్ 166 (2013 సివిల్ అప్పీల్ నం. 9858 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు, SLP (C) నం. 1056 ఆఫ్ 2008) Dt 31 అక్టోబర్ 2013 ప్రకారం ఆదాయపు పన్ను రిటర్న్ చేసిన వ్యక్తికి ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.

# ఎందుకు సంఘీభావం ప్రకటించాలి?

- ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల

**అమరావతి , మహానాడు:**

స్వలాభం కోసం చేస్తున్న ధర్నాకు కాంగ్రెస్ ఎందుకు సంఘీభావం ప్రకటించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల జగన్ ను ప్రశ్నించారు. పార్టీ ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా..? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా..? 5 ఏళ్లు బీజేపితో సంబంధం పెట్టుకుని, విభజన హక్కులను, ప్రత్యేక హోదాను బీజేపీకి తాకట్టు పెట్టి.. ఆఖరుకి మణిపూర్ ఘటనపై నోరెత్తని మీకు. ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకు రావడం విడ్డూరం.

క్రిస్టియన్ అయి ఉండి క్రైస్తవులను ఊచకోత గురి చేసినా.. నోరు మెదపకుండా విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో బీజేపీకే మద్దతు ఇచ్చారు కదా? వైయస్సార్ వ్యతిరేకించిన మతతత్వ బీజేపికే జై కొట్టారు కదా? మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీనుంచి సంఘీభావం వచ్చిందా అని ప్రశ్నించారు.

మీ నిరసనలో నిజం లేదని, స్వలాభం తప్ప...రాష్ట్రానికి



ప్రయోజనం శూన్యమని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. సిద్ధం అన్న వాళ్లకు 11 మంది బలం సరిపోలేదా.. ఇప్పుడు కలిసి పోరాడుదాం అంటున్నారు అని ఎద్దేవా చేశారు.

## రక్షణ రంగాన్ని అగ్రపథంలో
# నిలిపిన మహోన్నతుడు కలాం

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట , మహానాడు:**

భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. శాస్త్రవేత్తగా, ప్రజా రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని టీడీపీ జాతీయ కోశాధికారి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కొనియాడారు. కలాం వర్ధంతిని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల అబ్దుల్ కలాం విగ్రహానికి స్థానిక నేతలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.. మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి అన్నారు.



రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన స్వభావం ఎందరికో మార్గనిర్దేశం. 'కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి' అని కలాం చెప్పిన మంచి మాట యువతలో ఆత్మవిశ్వాసం నింపుతుందన్నారు. ఒక శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించిన కలాం.. తర్వాత అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు ఎన్నో విజయాలు అందించారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి సేవల్ని భారత జాతి ఎన్నటికీ మరచిపోదన్నారు.

# మీ విజయం కోసం దేశం ఎదురుచూస్తోంది

- ఖేలో ఇండియా, టార్గెట్ ఒలింపిక్స్ పోడియం స్కీమ్ (TOPS) ద్వారా అద్భుతమైన, సమగ్రమైన క్రీడావాతావరణాన్ని దేశంలో సృష్టించాం.
- మణిపూర్‌లో రూ.634 కోట్లతో దేశంలోనే తొలి అత్యాధునిక క్రీడా విశ్వవిద్యాలయ నిర్మాణం. దీని ద్వారా ప్రపంచ క్రీడా వ్యవస్థలో భారతదేశాన్ని ఓ పవర్ హౌజ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం
- దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ఖేలో ఇండియా సెంటర్లు, 30 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ద్వారా ఔత్సాహిక క్రీడాకారులకు అసమాన అవకాశాల కల్పన
- మల్లఖంబ్, థాంగ్ టా, గట్కా, కల్పెట్ట వంటి సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం. ఖేల్ మహాకుంభ్ ద్వారా మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం.

ప్రతిష్టాత్మకమైన 2024 ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపేందుకు నాతోపాటుగా 140 కోట్ల మంది ప్రజలు ఏకతాటిపైకి వచ్చారు. ఈ సందర్భం ప్రతిభారతీయుడి మదిని గర్వంతో నిండేలా చేసింది.

ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం ప్రతి క్రీడాకారుడి స్వప్నం. ఇందుకోసం వారు పడుతున్న కఠోరమైన శ్రమ అనిర్వచనీయం. యువ భారతానికి ప్రతీకగా.. 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' నినాదంతో పారిస్ వేదికగా ఒలింపిక్స్ క్రీడల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు.. తమ స్వప్నాన్ని సాకారం చేసుకునే తుది అంకానికి చేరుకున్నారు.

2023లో జరిగిన ఆసియా క్రీడల్లో 107 మెడల్స్ సాధించిన భారతదేశం.. ప్రపంచ క్రీడావేదికలపై రానున్న రోజుల్లో సత్తా చాటేందుకు తమలో ఉన్న సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అందుకే యావత్ ప్రపంచం ఈసారి భారతదేశ క్రీడాకారుల సత్తాను చూసేందుకు ఉత్సాహంగా ఉంది. భారతదేశ యువతో ప్రతిభకు లోటు లేదు. మరీ ముఖ్యంగా క్రీడాసామర్థ్యానికి కొరతే లేదు.

అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ క్రీడాసామర్థ్యానికి సానబట్టి అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు రాణించేందుకు అవసరమైన సంపూర్ణమైన సహకారాన్ని అందిస్తోంది. అది ఖేలో ఇండియా కావొచ్చు, అది టార్గెట్



ఒలింపిక్స్ పోడియం స్కీమ్ (TOPS) కావొచ్చు, ఇలాంటి ఇతర పథకాలు కావొచ్చు. సత్తా ఉన్న క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభకు సానబట్టేందుకు.. అసాధారణ రీతిలో ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

ఒలింపిక్ పథకాన్ని సాధించాలన్న లక్ష్యమే ఊపిరిగి బతుకుతున్న క్రీడాకారుల స్వప్నానికి రూపమిచ్చేలా TOPS పథకానికి రూపకల్పన జరిగింది. భారతదేశ మిషన్ ఒలింపిక్స్ సెల్ (MOC) అనే ఓ కమిటీని ఏర్పాటుచేసి.. ఇందులో మాజీ అథ్లెట్లు, కోచ్ లు, వివిధ క్రీడాసంఘాలకు సంబంధించిన సమర్థులైన అధికారులను కేంద్రం నియమించింది. వీటి ద్వారా క్రీడాకారులు పథకాలు సాధించేందుకు ఏమేం కావాలి, వాటిని ఎలా సమకూర్చాలనే దానిపై ప్రత్యేక దృష్టి సారించింది.

బ్యాడ్మింటన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్స్ మెడల్ సాధించిన పీవీ సింధు విషయంలో గమనిస్తే.. సింధు మూడోసారి ఒలింపిక్స్ పథకాన్ని సాధించేలా 12 మంది ప్రత్యేక నిపుణుల బృందం.. ఆమెకు సహకరిస్తోంది. ఇందులో భాగంగా.. జర్మనీ-ఫ్రెంచ్ సరిహద్దుల్లోని 'సార్ బ్రూకెన్' అనే చోట సింధుకు బూట్ క్యాంప్ ఏర్పాటుచేసి శిక్షణనిస్తున్నారు.

టేబుల్ టెన్నిస్ చాంపియన్ మానికా బాత్రాకోసం.. బాల్ బౌన్సింగ్, పేస్, స్పిన్ బాగా ఉండే చైనా నుంచి ఇంపోర్ట్ చేసుకున్న టేబుల్ టెన్నిస్ బల్లను సిద్ధం చేశారు. హార్స్ రైడింగ్ లో భాగమైన.. ఈక్వెస్ట్రేన్ పోటీలో పాల్గొనే అనుష్ అగర్వాల్ కోసం.. ఆయన గుర్రానికి అవసరమయ్యే ప్రత్యేక ఫీడ్ ను, బ్లాంకెట్లు, బూట్స్, సాడిల్స్ వంటివి సమకూర్చారు. ఇలా ప్రతి క్రీడాకారుడికి అవసరమైన.. వసతులను సమకూర్చి ఒలింపిక్స్ పథకాలు సాధించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేసింది.

భారత క్రీడారంగంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి అంతర్జాతీయ వేదికలమైన మన క్రీడాకారులు సత్తాచాటేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. రూ.634.34 కోట్లతో.. భారతదేశపు తొలి నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని మణిపూర్‌లో ఏర్పాటు చేసింది. స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్, కోచింగ్, స్పోర్ట్స్ సైకాలజీ వంటి కీలకమైన అంశాలపై ఈ యూనివర్సిటీ ప్రత్యేక దృష్టి సారించింది.

క్రీడలకోసం బడ్జెట్ విషయంలో రాజీలేని నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీని ఫలితాలు క్షేత్రస్థాయిలో కనబడుతున్నాయి. చాలా మంది ఔత్సాహికులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ.. తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

ఇవాళ దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ఖేలో ఇండియా కేంద్రాలు, 30కి పైగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లు పని చేస్తున్నాయి. ఔత్సాహిక యువతకు నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం (NEP) కూడా.. దేశ రేపటి భవిష్యత్తు అయిన చిన్నారుల్లో ఇప్పటినుంచే క్రీడాసంస్కృతిని ప్రోత్సహించే దిశగా ఎంతో సానుకూలంగా ముందుకెళ్తోంది.

దీంతోపాటుగా మనదేశపు ప్రాచీన క్రీడలైన మల్లకుంభ్, థాంగ్ టా, గట్కా, కల్పెట్ట వంటి క్రీడలను ప్రమోట్ చేస్తోంది. 'ఖేల్ మహాకుంబ్' వంటి వేదికల ద్వారా.. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిక్షిప్తంగా ఉన్న క్రీడాసామర్థ్యాన్ని వెలికితీసి వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది.

ఇవాళ మన దేశ యువ క్రీడాకారులంతా ప్రపంచపు అత్యుత్తమ క్రీడావేదికపై.. మన త్రివర్ణ పతాకాన్ని రెపరెప లాగించేందుకు సిద్ధమయ్యారు.

వారందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంలో యావద్భారతం క్రీడాకారులందరికీ అండగా నిలుస్తోంది. వారి విజ యాలను ఉత్సవంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. 'విజ యంతో తిరిగి రండి.. రేపటి దేశ భవిష్యత్తులో స్ఫూర్తి నింపండి' అని ప్రతి భారతీయుడి మనసు కోరుకుంటోంది.



**- జి. కిషన్ రెడ్డి**

(రచయిత కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి)

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, జులై 2024



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సీపీఎం ప్రతినిధి బృందం



పవన్ కళ్యాణ్‌తో
బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన భేటీ



## పోరాటాల ఫలితంగానే వైకాపా పరాజయం

● పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్

విజయవాడ, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ద్వారా ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఘోరపరాజయం పాలైందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అన్నారు. పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నుంచి పార్ల మెంట్‌కు, శాసనసభకు ఎన్నికైన నాయకులకు సన్మాన కార్య క్రమం బాలోత్సవ భవన్లో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పంచా యతీ రాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం ఆధ్వ ర్యంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో భవిష్యత్ కార్యా చరణపై చర్చించారు. ఛాంబర్ నాయకత్వం నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ లను సన్మానించారు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... 14, 15వ ఆర్థిక సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలకు పంపించిన నిధులను గత ప్రభుత్వం తన సొంత అవసరాలకు వాడుకుందని, ఆ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ద్వారా వై వి బి రాజేంద్రప్రసాద్ అడుగుజాడల్లో, నాయకత్వంలో పనిచేసి నేను ఈ స్థాయికి వచ్చానన్నారు. పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘం కు ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఉన్న ఎమ్మెల్యేగా గెలుపొందడానికి కావలసిన స్ఫూర్తి, ఓర్పు రాజేంద్రప్రసాద్ ద్వారానే నేర్చుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు, కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దార్శనికుడు కలాం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, మహానాడు:

మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గుర్తింపు పొందారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొనియాడారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు నిర్వ హించారు. స్థానిక ఎన్డీఏ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశాన్ని ఎంతో ముందుకు నడిపిం చారన్నారు. సంకల్పం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా చేరగలమన్న సందేశాన్ని యువతరానికి అందించారన్నారు. దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికులు కలాం అని కొనియాడారు.

## హైదరాబాద్‌లో రెండ్రోజులు మద్యం షాపులు బంద్



హైదరాబాద్, మహానాడు:

బోనాల పండుగను వైభవంగా జరుపుతున్న నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు, అవకతవకలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మద్యం దుకాణాలు మూసి వేయాలని అధికారులు నిర్ణయించారు. మహంకాళీ బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా నాన్ ప్రొప్రయిటరీ క్లబ్బు, స్టార్ హెూటళ్లు, రెస్టారెంట్లతో సహా అన్ని వైన్స్ షాపులు మూసి వేయనున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి చెప్పారు.

దీంతో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు మద్యం షాపులు మూతపడనున్నాయి.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

శ్రీశైలం, మహానాడు:

కృష్ణా ఎగువ పరివాహక ప్రాంతంలో భారీగా వర్షాలు పడుతుండటంతో ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, రోజా జలాశయాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం పెరిగింది. దీంతో శ్రీశైలం జలాశయానికి 3,43,888 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. శ్రీశైలం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 57,300 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

తుంగభద్ర జలాలు 4 లక్షల క్యూసెక్కులకు పైగా శ్రీశైలం జలాశయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 863.40 అడుగులకు నీటిమట్టం పెరిగింది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 116.9200 టీఎంసీల నీరు ఉంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 52,199 క్యూసెక్కుల నీరు



వస్తోంది. సాగర్ కుడి కాలువ ద్వారా 6112 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 506.60 అడుగుల వద్ద కొనసాగుతుంది.



## ప్రపంచానికే ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం

● మాజీమంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల

మంగళగిరి, మహానాడు:

భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహో న్నత వ్యక్తి... మిసైల్ మ్యాన్‌గా కీర్తింపబడిన మహనీయుడు ... రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన ఘనుడు.. సమస్త ప్రపంచానికి ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు క్షిపణి పితామహుడు, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.

కలాం వర్ధంతి సందర్భంగా మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూల దండలు వేసి ఆయన సేవలను కొనియాడారు. మిసైల్ మ్యాన్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని కుల మతాలకు అతీతంగా దేశానికి సేవలు చేయాలని కోరారు.

నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, మాజీమంత్రి పీతల సుజాత, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, పార్టీ నేతలు చప్పిడి రాజశేఖర్, పర్చూరి కృష్ణ, హాజీ హసన్ భాషా, దేవినేని శంకర్ నాయుడు, గోళ్ళ ప్రభాకర్, షేక్ రసూల్, కొండలు తది తరులు ఉన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిద్దాం

● ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, మహానాడు:

డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలను యువత కొనసాగించా లని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణ కార్యాలయంలో డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. అబ్దుల్‌కలాం దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. ఆదర్శ రాష్ట్ర పతిగా దేశానికి సేవలందించారు. పేదరిక నిర్మూలన జరగాలని గొప్ప ఆశయంతో ముందుకు నడిచిన అబ్దుల్ కలాంను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. సైంటిస్ట్ గా అపారమైన అనుభవం గడించారన్నారు. మాజీ ప్రధాని వాజ్ పెయి, అద్వానీ, ముఖ్య మంత్రి చంద్రబాబు కోరిక మేరకు ఏకగ్రీవంగా రాష్ట్రపతిగా ఆమోదించారని అలాంటి గొప్ప వ్యక్తి కలాం అని అన్నారు. అబ్దుల్ కలాం ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా




తీసుకోవాలన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ అయిబ్ ఖాన్, టీడీపీ నాయకులు రియల్ ఎస్టేట్ జానీ, బీసీనాయకులు గుంజి కాలింగ రాజు, గంగినేని ఆంజనేయులు కుంట కోటిరెడ్డి, ఈశ్వరయ్య, గుంజర పున్నయ్య, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చేయడమే నా లక్ష్యం

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మహానాడు:

పట్టణ వాసులకు తాగునీటి సమస్య లేకుండా చేయడమే నా ప్రథమ లక్ష్యం, మినరల్ వాటర్ ను అతి తక్కువ ధరకు త్వరలో పేట ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2. 3 నెలలుగా పట్టణ వాసులకు ఏర్పడిన తాగునీటి సమస్యకు చరమగీతం పాడనున్నానని, పట్టణ వాసులకు తాగునీటి సమస్య లేకుండా చేస్తామని ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేసారు. పాత మంచి నీటి చెరువు, కొత్త మంచి నీటి చెరువుల వద్ద మోటార్ల ద్వారా నీటిని నింపుతున్న పనులను శనివారం పర్యవేక్షించారు.

ఈ సంధర్భంగా ఆయన మట్లాడుతూ.. పేట తాగు నీటి సమస్యను ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్ళామన్నారు. 5 టీఎంసీల నీరు పట్టణ వాసుల తాగునీటి అవసరాలకు సరిపోవని, మరో 3 టీఎంసీల నీరు అదనంగా కావాలని అడిగి, ఒప్పించానని తెలిపారు. గత బుధవారం నుంచి మొదలైన నీటి విడుదల వచ్చే నెల 6 వ తారీఖు వరకు ఉంటుందని తెలియజేశారు. ఇక నుండి పట్టణంలోని మెరక ప్రాంతాలలో కూడా నీటి సమస్య లేకుండా నీటి పరిమాణాన్ని పెంచి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎన్టీఆర్ సుజల ద్వారా 2/- రూపాయలకే మినరల్ వాటర్ ను ఆగష్టు 15 నుంచి 25 అవుట్ లెట్ల ద్వారా ప్రజలకు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.కిన్లే నీటితో సమానంగా నాణ్యత కలిగిన మినరల్ వాటర్ ను కేవలం 2 రూపాయలకే ప్రజలకు అందించి తద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమము చేపట్టనున్నట్లు పుల్లారావు తెలియజేసారు. టిడ్కో నివాస గృహాలు విషయంలో కూడా ప్రత్యేక పర్యవేక్షణ తీసుకుంటున్నామని, అందులో భాగంగానే పట్టణ సీఐని పల్లె నిద్ర చేయమని ఆదేశించామని తెలిపారు. త్వరలో నేను కూడా స్వయంగా టిడ్కో గృహాల వద్ద పల్లెనిద్ర చేస్తానని



తెలియజేసారు.

టిడ్కో గృహాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఇక ఉపేక్షించమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతానని తెలిపారు. జిల్లాలో ఎవరికీ సాధ్యం కాని విదంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ 52 ఎకరాల సముదాయంలో కట్టిన 4500 ఇళ్లను అర్హులకే అందించి, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు నివాసం ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు పత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## సేవ, సహాయానికి మారుపేరు టీడీపీ

● ఎమ్మెల్యే గద్దె రామమోహన్

గుంటూరు, మహానాడు:



తెలుగుదేశం పార్టీ అంటే కేవలం రాజకీయాలు చేయడమే కాదని, ఆపన్నులకు సహాయం అందించడంలో కూడా ముందుం టుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ 4వ డివిజన్ కు చెందిన తుళ్లూరి నాగరాజు ఇటీవల చనిపోగా అతని పిల్లలు సన్విత, పరమేశ్వరిల స్కూలు ఫీజు నిమిత్తం రూ.10 వేలు, అలాగే ఇటీవల మరణిం చిన జట్టు రమణ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని గద్దె రామమోహన్ సొంత నిధులతో వారికి అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు కార్యాలయం వద్ద శనివారం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే సేవ, సహాయానికి మారుపేరు అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు సహాయం చేయడంతో పాటుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేల సంఖ్యలో క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందించామన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. తమ పార్టీకి అధికారం ఉన్నా లేకపోయినా టీడీపీ నాయ కులు, ప్రజాప్రతినిధులు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందంజలో ఉంటారని చెప్పారు. విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు, వరదలు వచ్చినప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నారా భువనేశ్వరి నేతృత్వంలో బాధితులను ఆదుకున్నా మన్నారు.

ఈ కార్యక్రమంలో గద్దె క్రాంతికుమార్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, పోలా మన్మధరావు, గద్దె రమేష్, మట్ట నాగేశ్వర రావు, పొట్లూరి దర్శిత్ తదితరులు పాల్గొన్నారు.

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 28, జులై 2024

## కాంగ్రెస్‌కు జోడెడ్ల బండి



హైదరాబాద్, మహానాడు:
కాంగ్రెస్‌కు చాలా ఏళ్ల తర్వాత జోడెడ్ల బండి దొరికింది.
ఆనాడు వైఎస్, డీఎస్ రాష్ట్రాన్ని ఎలా పరిగెత్తించారో అంతకంటే గొప్పగా రాష్ట్రాన్ని పరిగెత్తిస్తూ ప్రతిపక్షానికి మైండ్ బ్లాంక్ అయ్యేలా రేవంత్, భట్టి జోడీ బడ్జెట్ కూర్పులోనూ సంక్షేమ పథకాల అమల్లోనూ మా రూటే సపరేటు అంటూ తమ ప్రత్యేకతను సంతరించుకుంది.



## అలాంటి వ్యక్తి హెూంమంత్రా..హవ్వ!

● అమిత్‌షాపై విసుర్లు

న్యూఢిల్లీ,మహానాడు:
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తనపై చేసిన వ్యాఖ్యల పట్ల ఎన్సీపీ అధినేత శరద్ పవార్ తీవ్రంగా స్పందించారు. దేశంలోని అవినీతిపరులకు నేనొక ముఠా నాయకుడ్ని అంటూ అమిత్ షా నాపై విమర్శలు చేశారు. కానీ గతంలో ఓ కేసులో సుప్రీంకోర్టు అమిత్ షాను రెండేళ్లు గుజరాత్ నుంచి బహిష్కరించింది. అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశానికే హెూంమంత్రిగా ఉండడం విచిత్రం అని శరద్ పవార్ వ్యాఖ్యానించారు.
చట్టాన్ని దుర్వినియోగం చేశారన్న సొహ్రాబుద్దీన్ ఎన్ కౌంటర్ కేసులో అమిత్ షాను సుప్రీంకోర్టు రెండేళ్లు బహిష్కరించింది నిజం కాదా? మన దేశం ఎలాంటి వ్యక్తుల చేతిలో ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలి.. ఇటువంటి వ్యక్తులు దేశాన్ని అవినీతి మార్గంలోనే నడిపిస్తారు అంటూ శరద్ పవార్ ధ్వజమెత్తారు.

## బీజేపీ శాసనసభాపక్ష నేతగా విష్ణుకుమార్ రాజు

అమరావతి,మహానాడు:



బీజేపీ శాసనసభాపక్ష నేతగా విష్ణుకుమార్ రాజు ఎన్నికయ్యారు. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన విశాఖపట్నం నార్త్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొం దారు. శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన అనంతరం ఆయన మాట్లాడుతూ... 2014-19 మధ్య కూడా తనకు పార్టీ అధికారం ఇచ్చిందని తెలిపారు.
2019-24 మధ్య రాష్ట్రం దిగజారిపోయేలా పాలన సాగించిందని మండిపడ్డారు. తనను కూడా అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధించారని ఆరోపిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## టెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేది ఆగస్టు 3

అమరావతి,మహానాడు:
ఉపాధ్యాయ అర్హత పరీక్షకు జూలై నెల రెండవ తారీఖున నోటిఫికేషన్ వెలువడింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఆగస్టు నెల మూడో తేదీతో ముగియనుంది. దరఖాస్తు చేసుకోవడానికి ముగింపు తేదీని పొడిగిం



చడం జరగదని, అర్హత కలిగిన అభ్యర్థులు గడువు తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. ఇంతవరకు టెట్ పరీక్షకు 3,20,333 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఆన్లైన్ విధానంలో నిర్వహించే ఈ పరీక్షలు అక్టోబర్ నెల 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్నాయి అని పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నిబంధనల ప్రకారమే ఆక్రమణ తొలగింపు

● తాసిల్దార్ ధర్మరాజు

నెల్లిమర్ల, జూలై 27,మహానాడు:
ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే ధన్నానపేటలో ఆక్రమణను తొలగించామని, నెల్లిమర్ల తహసీల్దార్ ధర్మరాజు స్పష్టం చేశారు. రొడ్డును ఆక్రమించి నిర్మించిన ప్రహరీగోడను, ప్రజా ప్రయోజనాల కోసమే తొలగించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగానే ఆక్రమణ దారునికి ముందుగా నోటీసు కూడా ఇచ్చామని, తగిన గడువు ఇచ్చిన తరువాత, ఆక్రమణ దారుడి నుంచి స్పందన రాకపోవడంతో తొలగించడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు.

## ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతి

ఆర్ఎంపీపై చర్యలు తీసుకోవాలంటూ బాధితుల ఆందోళన

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే జీవీ భరోసా

వినుకొండ, మహానాడు:
ఆర్ఎంపీ చేసిన ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటన నూజెండ్ల మండలం బుర్రిపాలెంలో జరిగింది. గ్రామానికి చెందిన మేకలు కాసుకునే పేద రైతుకూలీ తాటి శ్రీను(32) కాలికి కురుపు(గడ్డ) రావడంతో శనివారం రవ్వారంలోని ఆర్.ఎం.పి వైద్యులు మల్లికార్జునరెడ్డి వద్దకు వెళ్లగా కాలిపై కురుపును తొలగించి ఇంజక్షన్ చేయడంతో శ్రీను శరీరమంతా దద్దుర్లు, వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు శ్రీనుని వినుకొండ తరలిస్తుండగా మృతి చెందాడు. దింతో కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. శ్రీనుని మృతి చెందడం బాధాకర మన్నారు.కాలికి కురుపుతో వెళ్లిన శ్రీనుకు ఆర్.ఎం.పి ప్రాథమిక అందించకుండా, నిబంధనలకు విరుద్ధంగా కురుపు గడ్డ తొలగించడం, ఇంజక్షన్ చేయడం తో వికటించి చనిపోవడం జరిగిందన్నారు. ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డి అసమర్థ వైద్యంతో పేద రైతు కూలీ ప్రాణం పోయి భార్య, నలుగురు పిల్లలు అనాధలు అవడానికి కారకుడయ్యాడన్నారు. శ్రీను మరణానికి కారకుడైన ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.
మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆర్ఎంపీ పరిధిని దాటి కురుపు గడ్డను తొలగించడం, నొప్పితో బాధపడుతున్న శ్రీనుకి కాలం



చెల్లిన ఇంజక్షన్ చేయటం వలన వికటించి చనిపోయాడని, ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్, మండల టిడిపి అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, టిడిపి నాయకులు గురునాథం, సోమేపల్లి బ్రహ్మయ్య ,రొడ్డ వీరాంజనేయరెడ్డి, గంగినేని బాబు ,గంగినేని ఆంజనేయులు, హాలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దేశంలో చట్టాల మార్పు వరం కాదు... శాపమే!

- ‘కొత్త జాడీలో పాత పచ్చడి’ లాంటిదే బిఎన్ఎస్
- రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగానే కొత్త చట్టాలు
- ప్రశ్నించే గొంతుకను అణగదొక్కేందుకే ప్రభుత్వ కుట్ర
- “రైతుల పోరాటం” స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాల్సిందే
- సదస్సులో ప్రముఖ న్యాయ కోవిదులు, కార్మిక, ప్రజా నేతలు ఉద్ఘాటన

తిరుపతి,మహానాడు:
దేశంలో చట్టాల మార్పు... వరం కాదని శాపమే నంటూ ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ న్యాయ వాది, సుంకర రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ జడ్జి గుర్రప్పతో పాటు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, వివిధ కార్మిక ప్రజాసంఘాల నేతలు ముక్తకంఠంతో ఉద్ఘాటించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అధ్యక్షతన తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో శనివారం ఉదయం నిర్వహించిన “దేశంలో చట్టాల మార్పు వరమా, శాపమా?’ అనే అంశంపై సదస్సును నిర్వహించారు.
దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు సత్వర న్యాయం అందించడం కోసమేనంటూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన చట్టాలన్నీ ‘కొత్త జాడీలో పాత పచ్చడి’ చందంగానే ఉందంటూ విమర్శించారు.
ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసిడ్యూర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల పేర్లు స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అదీనియం లను తీసు కొచ్చారని, వాటిని జూలై 1 నుంచి అమలుపరు స్తున్నారని తెలిపారు. వీటికి పేర్లు, సెక్షన్లు మార్చారే తప్ప ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ఏ మాత్రం తీసుకోలేదని దుయ్యబట్టారు.
భారత లా కమిషన్ చేసిన ప్రతిపాదనలు మార్పు లను ఏమాత్రం పట్టించుకోకుండా, పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుల ఆమోదం లేకుండానే, ఏకపక్షంగా నియంతృత్వ ధోరణితో బిజెపి ప్రభుత్వం బిల్లులను చట్టాలుగా ఆమోదించిందని వాపోయారు. కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజింగ్ క్రైమ్ పేరుతో ప్రశ్నించే గొంతుకులను అణగదొక్కేలా, న్యాయవ్యవస్థకు తూట్లు పొడిచేలా పోలీసు వ్యవస్థకు అధికారాలను కట్టబెట్టిందని ఆవేదన చెందారు.
దీనివల్ల ప్రజా, కార్మిక, దళిత ఉద్యమాలకు తీవ్ర నిర్బంధం తప్పదు అన్నారు. ఐపీసీ 123 ఏ లో రాజ ద్రోహంగా ఉన్న పేరును దేశద్రోహగా మార్చి బిఎన్ఎస్ 152 మార్పు చేసిందనీ, దీనివల్ల సామూ హిక నిం˘సనలు, ఆందోళనలు, సభలు చేపట్టి చేసే ప్రసంగాలు, ఉపన్యాసాలు, సైగలనూ దేశద్రోహంగా చిత్రీకరించే కుట్రకు తెర తీయడం బాధాకరమన్నారు.
ఒకటి రెండు కేసులు ఉన్న సామాన్యులను సైతం కంటిన్యూ ఆర్గనైజ్డ్ క్రైమ్ పేరుతో వారి కుటుంబ సభ్యులను సైతం నేరస్తులుగా చిత్రీకరించడం దుర్మార్గ మన్నారు. ఓవైపు న్యాయ వ్యవస్థకు ఉన్న హక్కులు , అధికారాలు రెవెన్యూ అధికారుల కే ఉండకూడదని ఆందోళనలు చేస్తుంటే వీటికి పూర్తి భిన్నంగా పోలీసు అధికారులకు సైతం స్పెషల్ మెజిస్ట్రేట్గా మార్చడం అత్యంత దుర్మార్గమన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎమర్జెన్సీ ని తలపించే పోలీసు రాజ్యంగా ఈ చట్టాలు చేయడం శోచనీయ మని పేర్కొన్నారు. బి.ఎన్.ఎస్ 195




ద్వారా 14 రోజుల పోలీసు కస్టడిని 40 నుంచి 60 రోజులకు పెంచుతూ చట్టం చేయడం ఎవరిని రక్షించడానికి? ఎవర్ని శిక్షించడానికో న్యాయ నిపుణులను సైతం అర్థం కావడం లేదన్నారు. వలస వాదం కాదు సొంతవాదము అంటూ చెబుతూ ఇండియా పేరును తొలగించడం కోసమే చేసిన కుట్ర తప్ప ఈ చట్టాల వల్ల పౌర సమాజానికి ఒరిగిందేమీ లేదని ఉద్ఘాటించారు.
రిటైర్డ్ జడ్జి గుర్రప్ప మాట్లాడుతూ... ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 26 ప్రకారం ఏదైనా ఒక దస్త్రం పోలీసుల ముందు ఇస్తే అలాంటి సందర్భంలో చెల్లుబాటు కాదని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, అలాంటిది నేటి ప్రభుత్వం పూర్తిగా పోలీసులకు సర్వాధికారాలను కట్టబెడుతూ చట్టం చేయడం దారుణం అన్నారు. న్యాయ నిపుణుల దిశా నిర్దేశం లేకుండానే ఈ కొత్త చట్టాలు పూర్తిగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తయారుచేసిందని విమర్శించారు.
సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజా, కార్మిక ,కర్షక, రైతాంగ చట్టాలను చేయడం పరిపాటిగా మారిందన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుంచి ఉన్న4 కార్మిక చట్టాలను కాల రాసిన ఘనత బిజెపి దేని అన్నారు.
కార్మికులకు భారత రాజ్యాంగం కల్పించిన మూడు ప్రధానమైన హక్కులు (సంగం పెట్టుకోవడం, సమస్యల పరిష్కారం కోసం యాజ మాన్యాలతో బేరసారాలు ఆడటం, ఆందోళనలు సమ్మెలు చేయడం) హరించే విధంగా నల్ల చట్టాలను తీసుకొచ్చిందని వాపోయారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను నిరసిస్తూ ఢిల్లీలో రైతుల పోరాటం స్ఫూర్తితో ఈ నూతన క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.
11 లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్ పెద్దలకు రుణమాఫీ చేసిన ఈ ప్రభుత్వం ఆ భారాలన్నింటినీ పేదలు, ఉద్యోగులు కార్మికులపై మోపుతోందని ధ్వజమెత్తారు. శిక్షలు పెంచితే ప్రమాదాలుతగ్గుతాయన్న కుంటి సాకుతో ట్రాన్స్పోర్ట్ రంగంలోని కార్మికులు డ్రైవర్లపై తీవ్ర నిర్బంధాలు ఆంక్షలు కేసులను మోపుతోందని తెలిపారు. పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ దిశగా ఐక్యంగా పోరా డాలని పిలుపునిచ్చారు.
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ.... నూతన క్రిమినల్ చట్టాల పేరుతో గత ఏడాది ఆగస్టులో ఈ మూడు చట్టాలను ప్రతిపాదించడం, పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుల ఆమోదం లేకుండానే డిసెంబర్లో చట్టం చేయడం, జూలై నెల 1 నుంచి అమలులోకి తీసుకురావడం చూస్తుంటే “న్యాయం జరగడం కాదు ..తమకు శిక్ష వేయడమే ముఖ్యం” అన్నట్లు ఈ ప్రభుత్వం వ్యవ హరిస్తున్న తీరు స్పష్టం అవుతుందని పేర్కొన్నారు.
ఈ నూతన చట్టాలు ప్రశ్నించే గొంతుకులకు తీవ్ర ఆటంకంగా మారిందని, హక్కుల గురించి నోరు ఎత్తితే దేశద్రోహం కేసులు బనాయించడమంటే ఇది పూర్తిగా రాజ్యాంగ హననమేనని అన్నారు. కష్టజీవుల పక్షాన నిలబడటమే పాపమన్నట్లు వారి కుటుంబ సభ్యులపైనా తీవ్ర నిర్బంధం, కేసులు బనాయించడం, అరెస్టులు చేసేలా చట్టాలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ చట్టా లకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.
అనంతరం ఆల్ ఇండియా లాయర్స్ అసోసి యేషన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షులు కుమార్, జిల్లా అధ్యక్షులు హేమచంద్రారెడ్డి లు మాట్లాడుతూ...1975 ఎమర్జెన్సీ ని విధించిన జూలై 25న రాజ్యాంగ హత్య దినోత్సవం అని బిజెపి చెబుతోందని... వాస్తవంగా దుర్మార్గమైన మూడు క్రిమినల్ చట్టాలను అమలు చేస్తున్న జూలై 1న రాజ్యాంగ హత్య దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.
ఈ సదస్సులో ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు లేబూరి రత్నకుమార్, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి అంబురి సింధుజలు మాట్లాడుతూ పౌర సమాజానికి తీవ్ర విఘాతం కల్పించే ఈ చట్టాలను రద్దు చేయాలని, దానికోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
ఈ సదస్సులో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జీబిఎస్ మన్యం, సీనియర్ న్యాయవాదులు చల్లా వెంక టయ్యు, పత్తికొండ మురళి, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎం.నాగార్జునతో పాటు పలువురు న్యాయ వాదులు, విద్యావేత్తలు, కార్మిక ప్రజా సఘాల, నాయకులు పాల్గొన్నారు.

08
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 28, జులై 2024

## ఒలింపిక్స్‌లో కివీస్‌పై తొలి విజయం భారత్

పారిస్ ఒలింపిక్స్లో భారత హాకీ జట్టు బోణీ కొట్టింది. న్యూజిలాండ్లో జరిగిన మ్యాచ్లో 3-2తో విజయం సాధించింది. ఫస్ట్ హాఫ్లో కివీస్ గోల్ కొట్టి ఆధిక్యంలో వెళ్లగా సెకండాఫ్ లో పుంజుకున్న భారత్ స్కోర్ సమం చేసింది. తర్వాత ఇరు జట్లూ చెరో గోల్ కొట్టాయి. చివర్లో ఇండియా మళ్లీ గోల్ చేయడంతో విజయం సాధించింది. భారత్ ప్లేయర్లలో మన్దేప్, వివేక్, హర్మన్ప్రీత్ తలో గోల్ కొట్టారు.



## వైకాపా ఎమ్మెల్సీ టీడీపీలో చేరిక లాంఛనమే!

**అమరావతి, మహానాడు:**
వైకాపా ఎమ్మెల్సీ టీడీపీలో చేరిక లాంఛన ప్రాయమేనని తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ మేరకు వైకాపా ఎమ్మెల్సీ, మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం శాసన మండలి లాబీలో మంత్రి నారా లోకేశ్ను శనివారం కలిశారు. ఇప్పటికే మంత్రి ఫరూక్తో భేటీ అయిన జకియా ఖానం, లోకేశ్ని కుటుంబ సమేతంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జగన్ సహా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్టసభల్ని బహిష్కరించినా, జకియా ఖానం మండలికి హాజరవుతున్నారు. త్వరలో ఆమె తెలుగుదేశంలో చేరుతున్నారంటూ పార్టీ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.



## కృష్ణాజిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**మచిలీపట్నం, మహానాడు:**
కృష్ణాజిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాల్సిన ఆవశ్యకత ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం మచిలీపట్నంలో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గతంలోనూ కృష్ణాజిల్లా రాష్ట్రంలో అగ్రగామిగా ఉండేదన్నారు. సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుదామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం కృష్ణా జిల్లాను అన్ని రంగాల్లో మరింత బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రధానంగా సాగునీటి రంగాన్ని పటిష్టపరచుకుందామని పిలుపునిచ్చారు.



## జగన్‌కు చిన్నమెదడు చితికిపోయింది!

- తెదేపా జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య

**గుంటూరు, మహానాడు:**
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చిన్నమెదడు చితికిపోయిందని తెదేపా జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచ కొండ లక్ష్మయ్య ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వచ్చి కనీస వివరణ ఇవ్వకుండా ఢిల్లీలో చిత్ర విచిత్ర విన్యాసాలు చేశార న్నారు. శ్వేతపత్రం గురించి మాట్లాడ మంటే శ్వేత ఎవ్వరు అని అడిగే రకాలు తయారయ్యారన్నారు.




శాంతిభద్రతలని గగ్గోలు పెడుతుంటే శాంతికి భద్రత కల్పించే పనిలో వైకాపా నేతలు ఉన్నారన్నారు.
క్రైమ్‌కి, గంజాయికి క్యాపిటల్‌గా మార్చిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టే కృషి చేస్తున్నామన్నారు. అసెంబ్లీకి జగన్మోహన్ రెడ్డి వస్తేనే బాగుంటుంది. అసెంబ్లీకి రావాలి జగన్ కావాలి జగన్ అన్నదే మా నినాదం.
కేసులు ఎంతమంది మీద ఉన్నాయని అడిగితే నిలబడిన ఎమ్మెల్యేల కళ్లన్నీ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ రాకకోసం వేచి చూస్తున్నాయని ఎద్దేవా చేశారు.

## నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టండి



- ఎస్పీని కోరిన ఎమ్మెల్యే గళ్ళ మాధవి

**గుంటూరు, మహానాడు:**
పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గళ్ళ మాధవి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ను కోరారు. నగరంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బైక్ రేసింగ్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. నగరంలో గంజాయి సరఫరాపై పూర్తి సమాచారాన్ని ఎస్పీకి అందించారు. నగరంలో ఈట్ స్ట్రీట్ పై దృష్టి సారిస్తామన్నారు. నగరంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలకు తావు లేకుండా చూస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

## మాజీ సైనికుల సమస్యలను పరిష్కరిస్తా...

- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**బాపట్ల, మహానాడు:**
మాజీసైనికుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామయ్యేలా కృషి చేస్తానని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. కార్గిల్ దినోత్సవం సందర్భంగా అమర వీరులైన సైనికులకు జోహార్ నినాదాలతో అమర వీరుల సైనిక స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం మాజీసైనికులను సన్మానించారు. కార్యక్రమా నికి ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా అధ్యక్షత వహిం చారు.
ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మను మాజీసైనికులు ఘనంగా సన్మానిం చారు. 540 మంది సభ్యులు గల బాపట్ల మాజీ సైనికుల సంక్షేమ అసోసి యేషన్ జిల్లాలో మాత్రమే కాక రాష్ట్రంలోని మాజీ సైనికులకు బాపట్ల కార్యాలయంలో అందుతున్న సేవలను ఇండియన్ ఎక్స్ సర్వీసెస్ లీగ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రెడ్డి శ్రీనివాస వరప్రసాద్ వివరించారు.
మాజీసైనికులు దేశానికి వెన్నుముఖ లాంటివారని కొనియాడారు. దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన బాపట్ల రజ్జు బాషా తల్లి దర్యాబితో మాట్లాడి కుటుంబ విషయాలు తెసులుకున్నారు. ఉపాధ్యక్షులు ఖాదర్ మస్తాన్, సంయుక్త కార్యదర్శి షేక్ ఏస్థాని, కోశాధికారి వంశీ కృష్ణ, యుద్ధవీరులు, వీర నారీమణులు, సభ్యులు లక్ష్మి నారాయణ, కామరాజు, శ్రీనివాస రెడ్డి, వీర నాగేశ్వరరావు, రాఘవయ్య, లక్ష్మి, దర్యాబి, అలీ, ప్రశాంత్ కుమార్, వసంత రావు, మొహినుద్దీన్, మాజీ సైనికులు, వితంతువులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే జీవీ ఇంటికి కార్మిక శాఖ మంత్రి

**వినుకొండ, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీశైలం వెళ్ళి వస్తూ మార్గమధ్యంలో వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నివాసానికి చేరుకున్నారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జున రావు, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరావు, సీనియర్ టీడీపీ నాయకులు, లాయర్ రామ కోటేశ్వరావు, టీడీపి నాయుకులు ఘనంగా స్వగతం పలికారు. బ్రేక్‌ఫాస్ట్ అనంతరం మంత్రి అమరావతి బయలుదేరి వెళ్ళారు.





## దర్శిలో వైఎస్సార్సీపీకి షాక్

### తెదేపాలోకి భారీగా చేరిన వైకాపా నేతలు

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరిక

**దర్శి, మహానాడు:**
ప్రకాశం జిల్లాలో ఇప్పటివరకూ వైఎస్సార్సీపీకి కంచు కోటగా ఉన్న దర్శి నియోజకవర్గంలో అనూహ్య రాజకీయ మార్పులు చోటుచేసుకున్నాయి. నియోజకవర్గంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు ఆ పార్టీని వీడటంతో అక్కడ వైకాపా కోట బీటలు వారింది. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడంతో అక్కడ ఒక్కసారిగా అనూహ్య మార్పులు చేసుకున్నాయి. గొట్టిపాటి లక్ష్మి నాయకత్వ తీరును మెచ్చుకుని ఇతర పార్టీల నాయకత్వశ్రేణులు ఆమెతో కలిసి అడుగేయడానికి సిద్ధపడుతున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆమె సంకల్ప కృషికి తాముసైతం భాగస్వాములం అవుతామని ముందుకొస్తున్నారు. అందులో భాగంగా శనివారం ముండ్ల మూరు మండలానికి చెందిన పలువురు సర్పంచ్ లు, ఎంపీ టీసి, కార్యకర్తలు వైకాపాను వీడి లక్ష్మి సమక్షంలో టీడీపీలోకి చేరారు. గొట్టిపాటి లక్ష్మి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె వారందరికీ టీడీపీ కండువాలతో సత్కరించి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
వైకాపా ఎంపీటీసీలు దాసరి పెద్ద అంజయ్య (పసుపుగల్లు), చింతపల్లి వెంకటేశ్వర రావు (పూరిమెట్ల), వేముల పద్మా (అగ్రహారం), తెలుకుట్ల బ్రహ్మయ్య (నూజల్లపల్లి), తులసిబాయ్ (పులిపాడు తండా), కీర్తిపాటి పూర్ణ చంద్రరావు BJP (భీమవరం), సర్పంచ్: బాల సుందర రావు (పసుపుగళ్ళు ) తోపాటుగా 30 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.

### ఎన్డీఏ పాలనలోనే స్థానిక ప్రజాప్రతినిధులకు గౌరవం

గత వైఎస్ఆర్ సీపీ పాలనలో గ్రామ, మండల ప్రజాప్రతినిధులు ప్రజల మద్దతుతో గెలిచినప్పటికీ కేవలం ఉత్సవ విగ్రహాల్లానే మిగిలిపోయారని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అభివృద్ధి పట్ల పూర్తి నిర్లక్ష్యంతో స్థానిక సంస్థల నిధులను దారిమళ్ళించిందన్నారు. దీంతో ప్రజాప్రతినిధులుగా గెలిచినా తమ హయాంలో అభివృద్ధి చేయలేకపోయామనే బాధ ప్రతీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకూ ఉందని గుర్తుచేశారు. గత పాలకులు పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశార న్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంబంధాలను తెగిపోయిన విధంగా అప్పటి ప్రభుత్వ అరాచక పాలనను ఎవరూ జీర్ణించుకోలేరన్నారు. కాబట్టే, ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపారని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.



### ఢిల్లీ వెళ్లి ధర్నా చేయడం సిగ్గుచేటు

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి నెలైనా తిరగకుండానే రాష్ట్రపతి పాలన కోరుతూ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ధర్నా చేయడం అత్యంత సిగ్గుచేటు అని గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. కనీస ప్రతిపక్ష హోదా కోల్పోయి, వైసీపీని ఛీకొడుతున్న క్రమంలో ఆ పార్టీ కేడర్ మొత్తం ఖాళీ చేస్తున్నారు. ఇంకా ఆ పార్టీలో ఉన్నవారు కూడా ఆలోచించి మెరుగైన పాలన అందించే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం మంచిదని గొట్టిపాటి లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ మండల టీడీపీ మండల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 28, జులై 2024



## అల్లరి నరేష్ కథానాయకుడిగా

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ అలరిస్తున్నారు. ఇటీవల ఆయన మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.29 గా రూపొందనున్న ఈ సినిమాని అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా జూన్ 30న ప్రకటించారు. ఆ సమయంలో విడుదలైన సంకేత భాషతో కూడిన కాన్సెప్ట్ పోస్టర్, ఎంతో సృజనాత్మకంగా ఉండి, సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలోనూ పోస్టర్ వైరల్ అయింది.

ఇప్పుడు చిత్రబృందం అధికారికంగా జూలై 27న పూజా కార్యక్రమాలతో సినిమాను ప్రారంభించింది. “ఫ్యామిలీ డ్రామా” చిత్రంతో ప్రశంసలు అందుకున్న రచయిత-దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. వారం రోజుల్లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. నూతన కాన్సెప్ట్ తో రూపొందుతోన్న ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించి, ఘన విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా నిర్మాతలు నమ్మకం వ్యక్తం చేశారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అందాల తార రుహాని శర్మ ఈ చిత్రంలో అల్లరి నరేష్ తో తెరను పంచుకోనున్నారు. ప్రముఖ స్వరకర్త జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. జిజు సన్నీ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, రామకృష్ణ అర్రం ఎడిటర్‌గా, విశాల్ అబానీ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరి స్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# “ఆపరేషన్ రావణ్”కు మంచి రెస్పాన్స్ వస్తోంది

రక్షిత్ అట్లూరి హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ “ఆపరేషన్ రావణ్” నిన్న థియేటర్స్ లోకి వచ్చింది. ఈ సినిమాలో రాధిక



శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించారు. “ఆపరేషన్ రావణ్” చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో రూపొందించారు. సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటించింది. నిన్న (శుక్రవారం) గ్రాండ్ రిలీజ్ అయిన “ఆపరేషన్ రావణ్” సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోందని మూవీ టీమ్ చెబుతున్నారు. ఈ రోజు హైదరాబాద్ లో సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ – మా “ఆపరేషన్ రావణ్” సినిమాకు మీరంతా ఇస్తున్న సపోర్ట్ కు థ్యాంక్స్. సినిమా బాగుందనే టాక్ నిన్న మార్నింగ్ షోస్ నుంచే మొదలైంది. “ఆపరేషన్ రావణ్” కు అన్ని చోట్ల నుంచీ మంచి ఆదరణ దక్కుతోంది. నేను ఇప్పటిదాకా రూరల్ క్యారెక్టర్స్ లో కనిపించాను. ఈ సినిమాలో అర్బన్ లుక్ లో బాగున్నాననే ఫీడ్ బ్యాక్ ఇస్తున్నారు. నేను గతంలో చేసిన సినిమాలతో చూస్తే ఇందులో కొత్తగా ఉన్నానని చెబుతుండటం హ్యాపీగా ఉంది. మా కష్టానికి తగిన ఫలితంగా ప్రేక్షకులు విజయాన్ని అందించారు. మా మూవీలో సైకో ఎవరన్నది ఇంటర్వెల్ లోగా గెస్ చేస్తే సిల్వర్ కాయిన్ ఇస్తామని చెప్పాం. మీడియా నుంచి ఇద్దరు లేడీ రిపోర్టర్స్ కరెక్ట్‌గా గెస్ చేశారు. వారికి సిల్వర్ కాయిన్ ఇవ్వడం సంతోషంగా ఉంది. అన్నారు.

# I am what I am పుస్తకాన్ని ఆవిష్కరణలో మంత్రి సీతక్క

హైదరాబాద్, మహానాడు:

ప్రముఖ సంఘసేవకురాలు, ప్రజ్వల సేవాసంస్థ నిర్వాహకురాలు డా. సునీతా కృష్ణన్ రాసిన I am what I am పుస్తకాన్ని తెలంగాణ మంత్రి సీతక్క ఆవిష్కరించారు. బేగంపేటలోని పార్క్ గ్రీన్ హెూటల్‌లో శుక్రవారం జరిగిన పుస్తకావిష్కరణ సభకు మంత్రి సీతక్క, అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పుస్తకావిష్కరణ అనంతరం మంత్రి సీతక్క ప్రసగించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ‘హ్యూమన్ ట్రాఫికింగ్‌లో చిక్కుకున్న అమ్మయిలను కాపాడిన సునీతా కృష్ణన్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయం. అత్యాచార బాధితులు కుంగి పోకుండా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం సునీతా కృష్ణన్ గొప్పతనం. సునీతా కృష్ణన్ ఒక సర్వైవరే కాదు ఒక సేవియర్. తన గాయాలను ఉద్యమాలుగా మలచిన సునీతా కృష్ణన్ నాకు కూడా స్ఫూర్తే. దాడులకు వెరవకుండా ఎందరో అమ్మాయిలను హ్యూమన్ ట్రాఫికింగ్ నుంచి కాపాడింది. బలవంతంగా వ్యభిచార కూపంలోకి నెట్టబడిన ఆడపిల్లలను రక్షించి వారికి తిరిగి మంచి జీవితాల్ని ప్రసాదించడం సునీతా




కృష్ణన్ గొప్పతనం. అందుకే జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వాలకు సునీతా కృష్ణన్ ఒక రోల్ మోడల్. ఆమె పోరాటాలకు, కృషికి ప్రభుత్వం ఎల్లపుడూ అండగా ఉంటుంది. సునీతా కృష్ణన్ పోరాటంలో భాగస్వామ్యులైన అందరికీ ప్రభుత్వం తరఫున అభినందనలు’ అని అన్నారు.

## నువ్వు నాకు నచ్చావ్ తరహా ఎంటర్‌టైనర్

# ఉషాపరిణయం: దర్శకుడు కె.విజయ్‌భాస్కర్

- దర్శకుడు కె.విజయ్‌భాస్కర్



నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్‌భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఉషా పరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. కె.విజయ్‌భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్యతారలు.ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా కె.విజయ్‌భాస్కర్ మీడియాతో ముచ్చటించారు ఆ విశేషాలివి.

**చాలా విరామం తరువాత ‘ఉషా పరిణయం’తో రాబోతున్నారు ఇది ఎలాంటి కథ?**

ఉషా పరిణయం ప్రేమకు నేను ఇచ్చే నిర్వచనం. ఈ మధ్య ప్రేమకు అర్థం మారిపోయింది. ప్రేమ పేరుతో అమ్మాయిలపై దాడులు జరగడం ఎక్కువైపోయింది.. అసలు అది ప్రేమకాదు. అందరు అలాంటిది జరిగినప్పుడు అందరూ ప్రేమోన్మాదం అని రాస్తున్నారు అలా రాయకండి అంది ఓన్లీ ఉన్మాదం. అలాంటి వాడు శాడిస్ట్. వాడు లవర్ కాదు. లవ్ అనేది ఎప్పుడూ హింసాత్మకంగా వుండదు. హింసాత్మకంగా వుంటే అది ప్రేమే కాదు. అలా నా స్టయిల్‌లో చెప్పాలనుకున్నాను. ప్రేమ అలా మారిపోయింది. అలా కాదు ఇలా వుంటే బాగుంటుందని నా స్టయిల్‌లో చెబుతున్నాను. ఈ పాయింట్‌తో ఓ కథ చెప్పాలనుకున్నా చెబుతున్నాను. ఇట్స్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్. ఇది మేసేజ్‌లా వుండదు. ఎంటర్‌టైనింగ్ వుంటుంది. అండర్ కరెంట్‌తో ట్రూలవ్ ను చూపించానుకున్నాను.

**ఈ కథ మీ తనయుడు శ్రీకమల్ కోసమే అనుకున్నారా?**

ఈ కథ ఇంతకుముందే చేసుకున్నాను. ఇద్దరి ముగ్గురికి చెప్పాను. జిలేబి తరువాత నాకు సరిపోయే కథతో సినిమా చేయండి అని కమల్ అడిగాడు. ఇది కమల్ వయసుకు మ్యాచ్ అయ్యే కథ అనిపించింది.

**కమల్ కెరీర్‌కు ఇది ఎలాంటి సినిమాగా వుండబోతుంది?**

కమల్‌కు ఇదొక మంచి అవకాశం. ఇంతకు ముందు కమల్ చేసిన సినిమా ఓన్లీ ఎంటర్‌టైనింగ్ సినిమా. ఇది ఇంటెన్సిటి ప్రేమకథ సినిమా. ఈ సినిమాతో తాన్వీ ఆకాంక్షను అనే తెలుగమ్మాయిని హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నాం. ఈ అమ్మాయిని జై చిరంజీవి టైమ్‌లో బాల నటిగా రిజెక్ట్ చేశాను. వెరీ గుడ్ గర్ల్ వెల్ బిహేవ్. వాళ్లిద్దరితో పాటు నాకు కూడా ఈ సినిమా మంచి అవకాశం. యూత్‌ఫుల్ కథ. మసాలా తరువాత నువ్వు నాకు నచ్చావ్ జానర్‌లో వున్న సినిమా చేసిన ఫీల్ కలిగింది.

**నేటి పరిస్థితుల్లో ఎంటర్‌టైన్‌మెంట్‌ను పండించడం టఫ్‌గా వుందని భావిస్తున్నారా?**

కామెడీని రాసుకోవడం ఛాలెంజింగ్‌గా ఏమీ లేదు. కామెడీకి బౌండర్స్ ఏమీ లేవు. కొంత మంది సీరియస్‌గా వుంటూ కూడా నవ్విస్తారు. నా సినిమాలో వుండే కామెడీ అంతా నా స్క్రిప్ట్‌లోనే వుంటుంది. పాత్రలో వుంటుంది. ఎవరి కోసం కథ చేస్తామో.. వాళ్లను దృష్టిలో పెట్టుకుని కామెడీ రాస్తాం. మన్మథుడు మెగాస్టార్ చిరంజీవికి మ్యాచ్ అవ్వదు. జై చిరంజీవ వెంకటేష్‌కు సరిపోదు.నువ్వు నాకు నచ్చావ్ వెంకటేష్‌ను తప్ప మరెవరినీ ఊహించుకోలేం. ఈ సినిమా కథ ఓ కుర్రాడి కోసం తయారుచేసిన కథ. కేవలం కొడుకు కోసం చేసిన కథ కాదు. వాడికి వయసు తగ్గ కథ ఇది. కానీ సినిమా చేసిన తరువాత కమల్ ఈసినిమా కరెక్ట్ అనిపించింది.

# ‘యావరేజ్ స్టూడెంట్ నాని’ టీజర్

మెరిసే మెరిసే సినిమాతో దర్శకుడిగా మొదటి సినిమాతోనే తన సత్తా చాటుకున్నారు పవన్ కుమార్ కొత్తూరి. ఇక ఇప్పుడు ఆయన దర్శకుడిగా, హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పవన్ కుమార్ తన రెండో సినిమా ‘యావరేజ్ స్టూడెంట్ నాని’తో హీరోగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న విడుదల కాబోతోంది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ఆల్రెడీ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్, మోషన్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్, పాటలకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. మోస్ట్ రొమాంటిక్‌గా సాగిన ఈ టీజర్ యూత్ ఆడియెన్స్‌ను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. మనం ఆర్డినరీ అయినా మనం ట్రై చేసే అమ్మాయి ఎక్స్‌ట్రార్డినరీగా



ఉండాలి’,, ‘కాలేజ్‌లో ఉన్నంత వరకే స్టూడెంట్ నాని.. ఆ తరువాత కూకట్ పల్లి నాని’ అంటూ సాగే డైలాగ్స్‌తో యావరేజ్ స్టూడెంట్ నాని మోస్ట్ రొమాంటిక్ అండ్ యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా సాగింది. ఈ టీజర్‌లో యూత్‌కి కావాల్సిన ప్రతీ అంశం ఉంది.

## ‘అలనాటి రామచంద్రుడు’ థియేట్రికల్ ట్రైలర్

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్ లో నటిస్తున్న లవ్ ఎంటర్‌టైనర్ ‘అలనాటి రామచంద్రుడు’. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది ఒక అమ్మాయిని గాఢంగా ప్రేమించే నిజాయితీ గల యువకుడి కథ. తను ఆమెతో గడిపిన ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తాడు. చుట్టుపక్కల ఉన్నవారందరూ తన ప్రేమ గురించి అమ్మాయికి చెప్పమని బలవంతం చేస్తారు. కానీ ఆమె నో చెబితే ఏమౌతుందో అని భయపడతాడు. అయితే వీరి మధ్య కొన్ని అనుకోని సంఘటనలు చోటుచేసు కుంటాయి. కథలోని డ్రామా, ఎమోషనల్ రిచ్‌నెస్‌ని ట్రైలర్ అద్భుతంగా క్యాప్చర్ చేసింది. అర్థవంతంగా రాసిన డైలాగ్‌లు, హత్తుకునే సన్నివేశాలతో మంచి రొమాం టిక్ డ్రామాతో కంప్లీట్ లవ్ స్టోరీని చూడబోతున్నామనే భరోసా ఇచ్చింది ట్రైలర్.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144